కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : సోమవారం 19 ఆగస్టు 2024
సంపుటి: 14, సంచిక: 136, పేజీలు 7, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## హక్కులను కాలరాసిన హసీనా

వ్యవస్థలను నాశనం చేశారు
సంస్కరణల అనంతరం త్వరలో ఎన్నికలు
అన్ని మతాలు, జాతుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
బంగ్లా సారథి యూనస్



2

## ఏపీ క్రికెట్ చీఫ్‌గా ఎంపీ కేశినేని



**విజయవాడ ఆగస్టు 18 (నిఘా న్యూస్)** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) నూతన అధ్యక్షుడిగా టీడీపీ విజయ వాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందుకు సంబంధించిన అధికారిక ..మిగతా 2లో



## త్వరలో మరోసారి రుణమాఫీ

### రుణమాఫీ కోసం 12 వేల కోట్లు నిధులు మంజూరు చేస్తాం

వరంగల్ ఆగస్టు 18 (నిఘా న్యూస్) రాష్ట్రవ్యాప్తంగా రైతు రుణమాఫీకి రూ.19వేల కోట్ల నిధులు మంజూరు చేశామని, మరో రూ.12వేల కోట్లు త్వరలోనే మంజూరు చేసి త్వరలోనే రైతులందరికీ రుణమాఫీని పూర్తి చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని నూతన మున్సిపాలిటీ భవనంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఎంపీ కడియం కావ్య, కలెక్టర్ ప్రావిణ్యతో కలిసి అమృత్ పథకం-2లో భాగంగా రూ. 11.74కోట్లతో పలు అభివృద్ధి పనులు, రూ.5కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర రాజధానిలో జరిగిన పలు సమీక్షల్లో పరకాల అభివృద్ధిపై చర్చించామన్నారు. టెక్స్‌టైల్ పార్కును దేశంలోనే రోమ్ మోడల్ పార్కుగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ ఆలోచనలో ఉందన్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భూమి కోల్పోయిన రైతులకు మంచి ధర చెల్లించి అండగా ఉంటామని, భూ సేకరణ పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తామని హామీ ఇచ్చారు.

## కులగణన తరువాతే... స్థానిక ఎన్నికలు

### కులగణనకు కేబినెట్ తీర్మానం చేసి 150 కోట్లు కేటాయింపు



- కులగణనపై వారం పది రోజుల్లో ప్రకటన
- కులగణన ఏ శాఖతో చేయించాలనే దానిపై త్వరలో నిర్ణయం
- కులగణనపై ముఖ్యమంత్రి పలుమార్లు చర్చలు
- గ్రామ పంచాయతీ ఎన్నికలపై మంత్రి పొన్నం
- రెండు లక్షల మంది గీత కార్మికులకు సేఫ్టీ మోకులు
- గీత కార్మికులెవరూ చెట్టుపై నుంచి పడి చనిపోకుండా చర్యలు
- సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ జయంతి సభలో మంత్రి పొన్నం

**హైదరాబాద్ ఆగస్టు 18 (నిఘా న్యూస్)** తెలంగాణ ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా రవీంద్ర భారతిలో కార్యక్రమం నిర్వహించారు. రవీంద్ర భారతిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించని కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో శాసనసభ వేదికగా కులగణనకు కేబినెట్ తీర్మానం చేసి జీవో ఇచ్చి, 150 కోట్లు కేటాయించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం హామీ ఇచ్చినట్టుగానే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కులగణన చేసిన తరువాతనే నిర్వహిస్తామని పొన్నం స్పష్టం చేశారు. త్వరలోనే కుల గణన కార్యక్రమం జరుగుతుందని, దానిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ ప్రభుత్వానికి ఆ చిత్తశుద్ధి ఉ ందని తెలిపారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి కులగణనపై పలు మార్లు ఆరా తీశారని, కులగణన కార్యక్రమం ఏ ఏజెన్సీ లేదా ఏ డిపార్ట్‌మెంట్ తో చేయించాలనే చర్చ జరుగుతుందని, మరో వారం పది రోజుల్లో కులగణన సంబంధించి జరిగిన పేపర్ వర్క్ ను బయటపెడతామని మాట ఇస్తున్నానని చెప్పారు. అలాగే రాష్ట్రంలో రెండు లక్షల మంది గీత కార్మికులకు సేఫ్టీ మోకులు ఇవ్వాలని నిర్ణయించామని, తాత్కాలికంగా 10 వేల మోకులు రెడీ అయ్యాయని అన్నారు. ఇక త్వరలోని రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ఇచ్చే విధంగా ఏర్పాటు చేసి, భవిష్యత్తులో ఏ గీత కార్మికుడు చెట్టుపై నుంచి పడి చనిపోకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అన్నారు.

## రాహుల్, ఖర్గేలకు కేటీఆర్ లేఖ

### రుణమాఫీపై రేవంత్ రెడ్డి మోసం చేశారని ఫిర్యాదు



హైదరాబాద్ ఆగస్టు 18 (నిఘా న్యూస్) తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి కాంగ్రెస్ సర్కార్ రుణమాఫీ పేరుతో రాహుల్ గాంధీ మోసం చేశారని విమర్శిస్తూ మాజీ మంత్రి కేటీఆర్ రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి లేఖ రాశారు. తెలంగాణలో రుణమాఫీ అందని లక్షలాది మంది రైతుల తరఫున ..మిగతా 2లో



అధికారంలోకి రాగానే...
## రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తాం

సచివాలయం ముందు
రాజీవ్ విగ్రహం పెట్టడానికి వ్యతిరేకం
శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పేరును మారుస్తాం
తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు పేరు పెడతాం
సెక్రటేరియట్ ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరిస్తాం : కేటీఆర్

2

## ఏపీ బేవరీజెస్ కార్పొరేషన్... మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి అరెస్టు?

అమరావతి ఆగస్టు 18 (నిఘా న్యూస్) కూటమి ప్రభుత్వం ఏర్పాటు తరువాత ఇటీవల ఏపీలో అరెస్టుల పర్వం మొదలైంది. జోగి రమేష్ కుమారుడు జోగి రాజీవ్ ను పోలీసులు ఇటీవల అరెస్ట్ చేశారు. తాజాగా ఏపీ బేవరీజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. ఏపీ సీఐడీ అధికారులు వాసుదేవరెడ్డిని అరెస్ట్ చేశారని సమాచారం. ఏపీలో మద్యం కుంభకోణంలో ..మిగతా 2లో



పీర్జాదిగూడ డబుల్ ఇండ్లకు...
## విద్యుత్ మీటర్లు లేకుండానే బిల్లులు

సుమారు100 ఇండ్ల నుండి లక్ష రూపాయల అక్రమ వసూళ్ళు
విద్యుత్ అధికారులకు భారీ మొత్తంలో లంచాలు
డబుల్ ఇండ్లలో లబ్ధిదారులను కాదని కబ్జాదారుల ఇష్టారాజ్యం
తమకు పట్టాలు ఇచ్చి కబ్జాదారులను ప్రోత్సహిస్తున్నారన్న లబ్ధిదారులు
సంవత్సర కాలంగా నిరసనలు ధర్నాలు చేపడుతున్నా పట్టించుకోని వైనం



**హైదరాబాద్ ఆగస్టు 18 (నిఘా న్యూస్)** పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలోని పర్వతాపురం డబుల్ బెడ్ రూమ్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ మీటర్లు లేకుండానే సుమారు 100 ఇండ్లకు కరెంటు సరఫరా చేస్తున్న అధికారులు. ప్రభుత్వం కేటాయించిన డబుల్ ఇండ్ల యజమానులను కాదని కబ్జాదారులు ఈ ఇండ్లలో తిష్ట వేశారు. ఈ వ్యవహారంపై గత కొంతకాలంగా లబ్ధిదారులు ఎమ్మార్వో స్థాయి నుండి ముఖ్యమంత్రి వరకు ఫిర్యాదుల రూపంలో వినతి పత్రాలను అందజేసి నిరసనలు ధర్నాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో కొంతమంది నాయకులు కబ్జాదారుల నుండి ..మిగతా 2లో

డాక్టర్ హత్యాచార కేసును...
## సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు

### ఆగస్టు 20వ తేదీన విచారణ



**న్యూఢిల్లీ ఆగస్టు 18 (నిఘా న్యూస్)** సుప్రీమ్ చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసుని విచారించనుంది. జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేపీ పర్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టేందుకు అంగీకరించింది. ఇప్పటికే ఈ కేసుపై విచారణ జరిపిన కోల్‌కత్తా హైకోర్టు కేసుని సీబీఐకి బదిలీ చేసింది. అప్పటి నుంచి విచారణ వేగవంతమైంది. సీబీఐ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కాలేజ్ ..మిగతా 2లో



2

క్షత్రియులు
నమ్మకానికి... విజయానికి
## మారుపేరు

తెలుగు సినిమాను హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్లిన నటుడు ప్రభాస్
క్షత్రియ సేవా సమితి అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి

## కూలీల ట్రక్కును ఢీకొన్న బస్సు

### 10 మంది మృతి



లక్నో/బులంద్ షహర్ ఆగస్టు 18 (నిఘా న్యూస్) ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రక్షాబంధన్ వేడుకలు జరుపుకునేందుకు ఇంటికి వెళ్తున్న కూలీల బస్సును ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో పది మంది మృతి చెందగా, పలువురు చిన్నారులు సహా 29 మంది ..మిగతా 2లో

శ్రీవారి సత్రాల నిర్మాణంలో...
## 1200 కోట్లు దుర్వినియోగం



చేతులు మారిన 10 శాతం కమిషన్ 100 కోట్లు
పోలవరం పొలిటిషియన్స్‌కి వరంగా మారింది
ఎయిర్ బస్సులు కాదు ఆర్టీసీ బస్సులలో శుభ్రత పెంచండి
మాజీ మంత్రి చింతామోహన్

2



## క్షత్రియులు నమ్మకానికి...
# విజయానికి మారుపేరు

హైదరాబాద్ ఆగస్టు 18 (నిఘా న్యూస్) కష్టపడే గుణం కారణంగా క్షత్రియులు ఎక్కడైనా సక్సెస్ అవుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నమ్మకానికి, విజయానికి క్షత్రియులు మారుపేరని కొనియాడారు. హైదరాబాద్‌లో క్షత్రియ సేవా సమితి ఆదివారం నిర్వహించిన అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన టాలీవుడ్ నటుడు ప్రభాస్ తెలుగు సినిమా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసించారు. టాలీవుడ్, బాలీవుడ్ రేంజ్ దాటి హాలీవుడ్ కు పోటీ ఇస్తున్న నటుడు ప్రభాస్ అన్నారు. ప్రభాస్ లేకుండా బాహుబలి క్యారెక్టర్ ఊహించలేం అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, దివంగత నటుడు కృష్ణంరాజుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. దక్షిణాదిన కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి అధికారంలో ఉందని, ఈ విజయాల్లో బోసురాజు కీలక పాత్ర పోషించారని కొనియాడారు.



# హక్కులను కాలరాసిన హసీనా

ఢాకా ఆగస్టు 18 (నిఘా న్యూస్) ప్రధానిగా ఉన్న సమయంలో అధికారాన్ని కాపాడుకునేందుకు షేక్ హసీనా అన్ని వ్యవస్థలను నాశనం చేశారని బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకుడు మహమ్మద్ యూనస్ ఆరోపించారు. దేశం అనేక విధాలుగా గందరగోళ పరిస్థితుల్లో చిక్కుకు పోయిన సమయంలో సారథ్య బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలను అదుపులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమన్నారు. బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారి విదేశీ దౌత్యవేత్తలను ఉద్దేశించి యూనస్ మాట్లాడినట్లు ఓ వార్తాసంస్థ తెలిపింది. అధికారంలో కొనసాగేందుకు షేక్ హసీనా నియంతృత్వ ధోరణిలో ప్రతి వ్యవస్థను నాశనం చేశారు. న్యాయవ్యవస్థ విచ్ఛిన్నమైంది. ప్రజాస్వామ్య హక్కులను కాలరాశారు. ఎన్నికల్లో అవకతవకలు జరిగాయి. రాజకీయ ప్రోద్బలంలో బ్యాంకులను లూటీ చేశారు. అధికార దుర్వినియోగంతో ఖజానాను కొల్లగొట్టారని యూనస్ ఆరోపించారు. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ, పాలనా విభాగం, రక్షణ రంగం, మీడియాలో సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. త్వరలోనే బంగ్లాదేశ్ సాధారణ స్థితికి చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. 'అన్ని మతాలు, జాతుల భద్రతకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. పోలీసు యంత్రాంగం ఇప్పటికే తన కార్యకలాపాలను పునఃప్రారంభించింది. అవసరం ఉన్నంతవరకు సాయుధ బలగాల సేవలు అందుబాటులో ఉంటాయి. కీలక సంస్కరణలు పూర్తి చేసిన వెంటనే స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తాం అని యూనస్ తెలిపారు. ఇటీవలి హింసాత్మక ఘటనలు, హత్యలకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బంగ్లాదేశ్ పునర్నిర్మాణానికి అంతర్జాతీయ సమాజం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.




## శ్రీవారి సత్రాల నిర్మాణంలో...
# 1200 కోట్లు దుర్వినియోగం

తిరుపతి అగస్ట్ 18(నిఘా న్యూస్) రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వ చేసిన అవినీతి వలన ప్రస్తుత కూటమి పాలన కుంటుపడిందని మాజీ తిరుపతి ఎంపీ చింతామోహన్ ఆరోపించారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆదివారం మీడియా ముందు ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రసిద్ధికెక్కిన తిరుమల శ్రీవారి ఆలయానికి భక్తులు సమర్పించిన టీటీడీ నిధులలో అవినీతి చోటు చేసుకుందన్నారు. రెండవ సత్రం తదితర కట్టడాల పేరుతో దాదాపు 1200 కోట్లు దుర్వినియోగం చేశారన్నారు. ఇందులో 10 శాతం కమిషన్ కూడా 100 కోట్లు అవినీతి జరిగిందని ఇది ఎవరిచ్చారు.ఎవరు చేతికి వెళ్ళిందని ఇది బహిర్గతం చేయాలంటూ డిమాండ్ చేశారు.లేని పక్షంలో నేడు ఆదివారం తాము తల పెడదామనుకున్న నిరసన ధర్నాను వచ్చే ఆదివారానికి వాయిదా వేసామన్నారు. పోలవరం ప్రాజెక్టును రాజకీయ నాయకులు వైయస్సార్ ,కిరణ్ కుమార్ రెడ్డి, చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి లకు ఓ వరంగా మారిందని ఈ గత సీఎం లు వారి పదవీకాంక్ష కోసం పోలవరాన్ని వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఏపీలో ఆరు విమానాశ్రయాలు తీసుకొస్తామన్న సీఎం చంద్రబాబు ఎయిర్ బస్సుల విషయాన్నీ పక్కనపెట్టి..మొదట ఆర్టీసీ బస్సులను శుభ్రపరచి ప్రయాణికులకు అసౌకర్యం కలక్కుండా చూడాలని హితవు పలికారు.

# రాహుల్, ఖర్గేలకు కేటీఆర్ లేఖ



మొదటి పేజీ తరువాయి...

ఈ లేఖ రాస్తున్నానని కేటీఆర్ తెలిపారు. సీఎం చెప్పిన అబద్ధాలు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు మధ్య ఉన్న స్పష్టమైన తేడాను ఈ లేఖలో పొందుపరిచారు. మీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిర్వాకం వలన ధగా పడిన లక్షలాది మంది తెలంగాణ రైతుల తరఫున లేఖ రాశాను అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఫల్యాలతో ముఖ్యంగా ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంటున్న రైతు రుణమాఫీ మోసం వలన లక్షలాదిమంది రైతులు తీవ్రమైన ఆవేదనలో ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట మీరు విడుదల చేసిన హామీలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ అనేది అత్యంత కీలకమైన అంశం అనే విషయాన్ని తన లేఖలో గుర్తు చేశారు. అబద్ధాలు, అభూత కల్పనలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. అధికారంలోకి రాగానే డిసెంబర్ 9న ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టిన సీఎం రేవంత్ 3 విడతలుగా మోసం చేస్తూ 8 నెలలుగా ఊరించి ఊరించి చివరికి రైతులను ఉసూరుమనిపించారు. కనీసం 40 శాతం కూడా రుణమాఫీ పూర్తి చేయకుండానే వందశాతం రుణమాఫీ పూర్తయి పోయిందని ప్రకటించడం వందకు వందశాతం అబద్ధం. అందుకే తెలంగాణలో రుణమాఫీ పేరిట జరిగిన నయవంచనకు సంబంధించిన లెక్కలు మీకు తెలుసో లేదో అనే ఉద్దేశంతో సీఎం చెప్పిన అబద్ధాలు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవాలకు మధ్య ఉన్న స్పష్టమైన తేడాను ఈ లేఖలో పొందుపరుస్తున్నాను. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు లక్షరూపాయల రుణమాఫీ చేస్తేనే 17 వేల కోట్లు ఖర్చయింది. ఏకంగా 36 లక్షల మంది రైతులు రుణవిముక్తులై లబ్ది చేకూరింది. కాంగ్రెస్ చెబుతున్నట్టు రెండు లక్షల రుణమాఫీ పూర్తయితే లబ్దిదారుల సంఖ్యతో పాటు రుణమాఫీ మొత్తం పెరగాలి, దాదాపు రెట్టింపు కావాలి. కానీ కేవలం 17,900 కోట్లతో రెండు లక్షల రుణమాఫీని పూర్తిచేశామనడం ముఖ్యమంత్రి డొల్లవాదనకు నిదర్శనం. 47 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి 22 లక్షల మందికి తూతూమంత్రంగా చేయడం కాంగ్రెస్ సర్కారు అసమర్థతకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోంది. అసలు లక్ష రూపాయల రుణమాఫీ కన్నా రెండు లక్షల రుణమాఫీ లబ్దిదారుల సంఖ్య 14 లక్షలు తగ్గడం రైతు రుణమాఫీ ఏ మేరకు విఫలమైందో అద్దం పడుతుంది. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ లెక్క ప్రకారం రెండు లక్షల రుణమాఫీకి 49,500 కోట్లు అంచనా వేశారు. ముఖ్యమంత్రే స్వయంగా రుణమాఫీకి 40వేల కోట్ల వరకు అవుతుందని తొలుత చెప్పుకొచ్చారు. కడుపు కట్టుకుంటే ఇది పెద్ద విషయం కాదని ఇంటర్వ్యూల్లో గొప్పలు చెప్పారు. చివరికి రాష్ట్ర కేబినెట్ సమావేశం వరకు వచ్చే సరికి 31 వేలకు దీన్ని కుదించారు. కనీసం అంతమేరకైనా చేశారా అంటే అదీ లేదు. రాష్ట్ర బడ్జెట్ లో మరింత కోత పెట్టి 26 వేల కోట్లు మాత్రమే కేటాయించారు. తీరా మూడు విడతల రుణమాఫీ తతంగాన్ని రూ.17,933 కోట్లతో మమ అనిపించారు. 49,500 కోట్ల రూపాయల రెండు లక్షల రుణమాఫీ కాస్తా, మూడు విడతల్లో దాదాపు మూడింతలు తగ్గి 17,933 చేరింది. 40 శాతం కూడా రుణమాఫీ చేయకుండా లక్షలాది మంది రైతులను నట్టేట ముంచి ప్రక్రియ పూర్తయిందని సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేయడంతో యావత్ తెలంగాణ ఇవాళ రైతుల ఆందోళనలతో అట్టుడుకుతోంది. కాంగ్రెస్ అధిష్టానానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రైతులను నిలువునా మోసం మోసం చేసిన ఈ రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు తన వైఖరి మార్చుకొని రాష్ట్రంలోని అన్నదాతలందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని రాష్ట్రంలోని అన్నదాతల పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అప్పటివరకు తెలంగాణ రైతాంగం పక్షాన పోరాటం చేస్తామని లేఖలో రాశారు.

# కూలీల ట్రక్కును ఢీకొన్న బస్సు

మొదటి పేజీ తరువాయి...

గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రిలో చేర్పించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల కథనం ప్రకారం అలీఘర్‌లోని అత్రౌలీ తహసీల్ లోని అహెరియా నాగ్లా గ్రామానికి చెందిన కార్మికులు ఘజియాబాద్‌లోని ఒక ఫ్యాక్టరీలో పని చేసేవారు. రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని కూలీలంతా ఆదివారం ఘజియాబాద్ నుంచి పికప్‌లో తమ తమ గ్రామాలకు తిరిగి వస్తున్నారు. ఉదయం10.15 ప్రాంతంలో సేలంపూర్ వద్దకు రాగానే వేగంగా వస్తున్న బస్సు పక్క నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదం అనంతరం రోడ్డుపై పడిన క్షతగాత్రులను స్థానికులు ప్రయివేటు వాహనాలు, అంబులెన్స్‌ల సాయంతో ప్రయివేటు ఆసుపత్రితో పాటు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అలాగే బస్సులో చిక్కుకున్న డ్రైవర్‌ను రక్షించే ప్రయత్నం చేశారు. అనంతరం క్రేన్ సాయంతో బస్సులో ఇరుక్కున్న డ్రైవర్‌ను బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి చేరుకున్న క్షతగాత్రులలో పది మంది మృతి చెందినట్లు వైద్యులు ప్రకటిం చారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం బదౌన్ నుంచి ఢిల్లీకి వెళ్తున్న దగ్గమార్ బస్సు డ్రైవర్ అతి వేగంతో మరో వాహనాన్ని ఓవర్ టేక్ చేశాడు. రోడ్డుపై పెద్ద సంఖ్యలో వాహనాలు



ఉండటంతో డ్రైవర్ ట్రాక్‌పైకి మళ్లించాడు. దీంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం 10.15 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగిందని, అనంతరం పోలీసులకు సమాచారం అందించగా, అరగంట ఆలస్యంగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారని స్థానికులు ఆరోపించారు.

## ఏపీ బేవరీజెస్ కార్పొరేషన్...
# మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి అరెస్టు?

మొదటి పేజీ తరువాయి...

వాసుదేవరెడ్డి కీలక పాత్ర పోషించారని ఆరోపణలున్నాయి. ప్రస్తుతం ఓ అజ్ఞాత ప్రాంతంలో ఏపీ బేవరీజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీని సీఐడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జే బ్రాండ్ మద్యం విక్రయాల విషయంపై వాసుదేవరెడ్డిపై భారీ అభియోగాలు నమోదయ్యాయి. వైసీపీ హయాంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అప్పట్లో డిప్యూటేషన్ పై వాసుదేవరెడ్డిని రప్పించారని వార్తలు వచ్చాయి. ఏపీలో మద్యం విక్రయాలు పెంచే బాధ్యత ఆయనకు జగన్ అప్పగించారని టీడీపీ నేతలు గతంలోనే ఆరోపించారు. దాంతో వాసుదేవరెడ్డి రాష్ట్రంలో డిస్టిలరీలు, డిపోలు, షాపులపై అజమాయిషీ చేశారు. ఇంకా చెప్పాలంటే ఏపీలో జే బ్రాండ్లు తీసుకురావటంలో వాసుదేవరెడ్డి కీలక పాత్ర పోషించారట. ఏపీలో మద్యంపై ఆదాయాన్ని ముందుగానే తాకట్టు పెట్టి వైసీపీ ప్రభుత్వం వేల కోట్లు అప్పులు తెచ్చిందని ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో ఏపీలో జరిగిన ఎన్నికల్లో వైసీపీ దారుణ ఓటమి చవిచూసింది. అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు గత ఐదేళ్లలో జరిగిన పాలనలో లోపాలు, అవినీతిపై ఫోకస్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక వాసుదేవరెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లగా 2 నెలల తరువాత ఏపీ సీఐడీ ఆయనను అరెస్ట్ చేసింది. వాసుదేవరెడ్డి అరెస్ట్ వార్త రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. వైసీపీ హయాంలో ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్లో భారీ అవినీతి జరిగిందని, ఎన్నికల అనంతరం కార్పొరేషన్ ఆఫీసు నుంచి ఫైళ్లు మాయం చేశారని వాసుదేవరెడ్డిపై సీఐడీ కేసు నమోదు చేసింది. తనను అరెస్ట్ చేయకుండా రక్షణ కల్పించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ను విచారించిన ధర్మాసనం వాసుదేవరెడ్డికి మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడం తెలిసిందే.

### ఫైళ్లు తరలించారని వాసుదేవరెడ్డిపై కేసు నమోదు

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం మ్నెగులూరుకు చెందిన శివకృష్ణ ఫిర్యాదుతో వాసుదేవరెడ్డి పై పోలీసులు కేసు నమోదు చేశారు. కార్పొరేషన్ నుంచి ఫైళ్లు తరలిస్తున్నట్లు చూశానని ఆ ఫిర్యాదులో శివకృష్ణ పేర్కొన్నారు. ఈ క్రమంలో ఏపీ సీఐడీ రంగంలోకి దిగింది. హైదరాబాద్లో వాసుదేవరెడ్డికి చెందిన ఓ ఖరీదైన విల్లాలో మూడు రోజుల పాటు సోదాలు నిర్వహించారు. ఆయనకు సంబంధించిన నివాసాలలో సోదాల్లో భాగంగా కీలకమైన డాక్యుమెంట్లు, పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే ట్రాఫిక్ సర్వీస్ ఉద్యోగిగా ఉండే వాసుదేవరెడ్డి డిప్యూటేషన్ పై ఏపీ ప్రభుత్వానికి వచ్చారు. అప్పటి సీఎం వైఎస్ జగన్, వాసుదేవరెడ్డికి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా బాధ్యతలు అప్పగించారు. వైసీపీ నేతలకు సంబంధించిన డిస్టిలరీల నుంచి వచ్చే మద్యాన్ని విక్రయించేలా చూశారని, మద్యం ఆదాయం చూపించి రాష్ట్ర ప్రభుత్వం అప్పులు తెచ్చుకోవడంలోనూ వాసుదేవరెడ్డి కీలకంగా వ్యవహరించారని టీడీపీ నేతలు ఆరోపించారు.

## అధికారంలోకి రాగానే...
# రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తాం

**సచివాలయం ముందు రాజీవ్ విగ్రహం పెట్టడానికి వ్యతిరేకం**

**శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పేరును మారుస్తాం**

**తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు పేరు పెడతాం**

**సెక్రటేరియట్ ముందు తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరిస్తాం : కేటీఆర్**

హైదరాబాద్ ఆగస్టు 18 (నిఘా న్యూస్) తెలంగాణ నూతన సెక్రటేరియట్ ముందు మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం కేటాయించిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఈ చర్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకోవటాన్ని తప్పుబట్టారు. గతంలో తాము అధికారంలో ఉన్నపుడు అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆ స్థలంలో పెడుతున్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే తొలగించి, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. తాము 2014లో అధికారంలోకి వచ్చినా, రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టు పేరు మార్చలేదని చెప్పారు. కానీ పేరు మార్చాలని కాంగ్రెస్ భావిస్తున్నట్లు అర్థమవుతుందోని, తాము మళ్లీ అధికారంలోకి రాగానే రాజీవ్ గాంధీ పేరు తొలగిస్తామన్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు తెలంగాణ బిడ్డ, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు లేదా ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. కేటీఆర్ చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. సోషల్ మీడియాలోనూ పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. రాజీవ్ గాంధీ



విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని కొందరు వ్యతిరేకిస్తే మరికొందరు సపోర్ట్ చేస్తున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై ప్రతిపక్షాలు అభ్యంతరం చెబుతున్నా, కాంగ్రెస్ మాత్రం వెనక్కి తగ్గేలా కనిపించటం లేదు. ఇప్పటికే సెక్రటేరియట్ ముందు కేటాయించిన స్థలంలోకి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తీసుకొచ్చి పెట్టారు. ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదతరులు పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ నెల 20న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. సోనియా గాంధీ లేదా రాహుల్ గాంధీ ప్రారంభించనున్నట్లు సమాచారం. ఒకవేళ కాంగ్రెస్ అగ్రనేతలు రాని పక్షంలో సీఎం రేవంత్ విగ్రహాన్ని ఆవిష్కరించే ఛాన్స్ ఉన్నట్లు కాంగ్రెస్ నేతలు వెల్లడించారు.



## డాక్టర్ హత్యాచార కేసును...
# సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి...

మాజీ ప్రిన్సిపల్‌ని విచారిస్తున్నారు. తోటి డాక్టర్‌లు, హాస్పిటల్ సిబ్బందితోనూ విచారణ జరుపుతున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం 30 మందికిపైగా పేర్లని నివేదికలో చేర్చినట్టు తెలుస్తోంది. దోషులకు కఠిన శిక్ష పడాలని ఇప్పటికే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ర్యాలీ చేపట్టారు. ఆగస్టు 9వ తేదీన ఆర్‌జీ కార్ హాస్పిటల్‌లోని ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం జరిగింది. సెమినార్ హాల్‌లో అర్ధనగ్నంగా ఆమె డెడ్‌బాడీ కనిపించడంతో సిబ్బంది షాక్ అయింది. దాదాపు 36 గంటల పాటు పని చేసిన బాధితురాలు ఇలా శవమై కనిపించడం అందరినీ ఆందోళనకు గురి చేసింది. శరీరమంతా గాయాలయ్యాయి. ప్రైవేట్ పార్ట్స్ నుంచి రక్తస్రావమైనట్టు పోస్ట్‌మార్టం రిపోర్ట్ వెల్లడించింది. మెడ విరిగి పోయింది. అత్యంత దారుణంగా హింసించి చంపినట్టు తేలింది. ఈ కేసులో ఓ వాలంటీర్‌ని అరెస్ట్ చేసిన పోలీసులు విచారణ జరుపుతున్నారు. బ్లూటూత్ హెడ్‌సెట్ ఆధారంగా ఆ నిందితుడిని అరెస్ట్ చేశారు. సామూహిక అత్యాచారం జరిగినట్టు వార్తలు వచ్చాయి. అయితే పోలీసులు మాత్రం కొట్టి పారేస్తున్నారు.

## పీర్జాదిగూడ డబుల్ ఇండ్లకు...
# విద్యుత్ మీటర్లు లేకుండానే బిల్లులు

మొదటి పేజీ తరువాయి...

విద్యుత్ అధికారుల దర్శకత్వంలో ప్రతి ఇంటి నుండి నెలకు 850 రూపాయలను విద్యుత్ బిల్లుగా వసూలు చేయడం పట్ల స్థానికులు నిరసన వ్యక్త పరిచారు. ఈ విధంగా సుమారు 100 ఇండ్ల నుండి సుమారు లక్ష రూపాయలు వసూలు చేస్తున్నట్లు బాధితులు అనుమానం వ్యక్తపరిచారు. అదేవిధంగా సమీపంలోని బోరు బావికి సైతం విద్యుత్ మీటరు లేదని, భారీ స్థాయిలో విద్యుత్ చౌర్యం జరుగుతున్నా అధికారులు ఏమి పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల సర్వత్రా చర్చనీయాంశ మైంది.గత కొన్ని సంవత్సరాలుగా తాము ఉంటున్న ఇండ్లకు వెంటనే విద్యుత్ మీటర్లు అందజేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ మీటర్ల విషయంలో అక్రమంగా వసూలు చేస్తున్న డబ్బులను వెంటనే నిలిపివేయాలని వారు కోరారు. రానున్న వినాయక చవితి సందర్భంగా ప్రతి ఇంటికి వెయ్యి రూపాయలు ఖచ్చితంగా ఇయ్యాలని ఇవ్వాలని కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కమిటీ తీర్మానించడాన్ని వ్యతిరేకిస్తున్నారు. దేవుని సేవకు తమకు చేతనైనంత విరాళం తప్పకుండా అందిస్తామని అయితే 1000 రూపాయలు ఖచ్చితంగా ఇవ్వాలని నిర్ణయించడం పట్ల వారు ఆవేదన వ్యక్తపరిచారు.

## ఏపీ క్రికెట్ చీఫ్‌గా
# ఎంపీ కేశినేని

మొదటి పేజీ తరువాయి...

ప్రకటన వచ్చే నెల 8న విడుదల కానుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే వరకు వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కుటుంబ సభ్యులు, అనుచరులచేతుల్లోనే ఏసీఏ ఉండేది. సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన తర్వాత వీరంతా తమ పదవులకు రాజీనామా చేశారు. విజయవాడలో ఈ నెల 4న జరిగిన సర్వసభ్య సమావేశంలో వీరి రాజీనామాలను ఆమోదించారు. ఈ నేపథ్యంలో కొత్త కార్యవర్గం కోసం కసరత్తు ప్రారంభమైంది. అధ్యక్షుడితోపాటు అపెక్స్ కౌన్సిల్లోని ఆరు పదవులకు విశాఖ స్టేడియంలో నామినేషన్లు స్వీకరించారు. అధ్యక్షుడిగా కేశినేని చిన్ని, ఉపాధ్యక్షుడిగా పి.వెంకట ప్రశాంత్, కార్యదర్శిగా సానా సతీశ్బాబు, సంయుక్త కార్యదర్శిగా పి.విష్ణుకుమార్రాజు (విశాఖ నార్త్ ఎమ్మెల్యే), కోశాధికారిగా దండమూడి శ్రీనివాస్, కౌన్సిలర్ గా డి. గౌరు విష్ణుతేజ్ నామినేషన్లు దాఖలు చేశారు. ఇంకెవరూ నామినేషన్లు వేయక పోవడంతో వీరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో వచ్చే నెల 8న ఈ ఎన్నికను అధికారికంగా ప్రకటించనున్నారు. ఆ తర్వాతి రోజున అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తారు.



మహాత్మా జ్యోతిరావు పూలే సంఘం తరపున పేదింటి అమ్మాయి వేదిక తల్లి పద్మ తండ్రి ఈశ్వర్ లకు 10 వేల రూపాయలు, వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఒక క్వింటాల్ బియ్యం అందజేసినట్లు రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ తెలిపారు.

*-రామంతాపూర్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):*

## గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షునిగా జెట్ట కిషోర్



**ఉప్పల్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరి గానే ఈ సారి కూడా ఉత్సవాలు బ్రహ్మాండంగా జరిపే బాధ్యత వహించే విధంగా నూతన అధ్యక్షుని గా జెట్ట కిషోర్ ని నియమించారు. ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు బోరంపేట రామరాజు, ఈరెల్లి రవీందర్ రెడ్డి, మేదిని రాజు, భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రామ్ రెడ్డి, గ్రామ పెద్దలు శామీర్పేట్ వినోద్ రెడ్డి, కమ్మ లక్ష్మణ్, రమాకాంత్ రెడ్డి, పబ్బతి శేఖర్ రెడ్డి, చింతల నరసింహ రెడ్డి, సుక్క కిరణ్, లింగంపల్లి అనిల్, అల్వాల నాగరాజు, అల్వాల నాగరాజు, గంధం సంపత్, అలెగ్జాండర్, నరేష్ నర్సింగోజు, అలె నరేందర్, పంగా మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, కాడిగే శేఖర్, సాయి రాజ్ రెడ్డి, బాబు, జహంగీర్, లింగంపల్లి పాపి, సతీష్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, కటికం రాజశేఖర్, గంగి శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన వీరుడు సర్దార్ పాపన్నగౌడ్

### ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**పెబ్బేరు, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అడుగుజాడల్లో నడువాలని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ కోరారు. 374వ జయంతిని పురస్కరించుకొని పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో సుభాస్ చంద్రబోస్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నాటి రాజులపై తిరుగుబాటు చేసి బహుజనులకు అండగా నిలబడి పోరాట పటిమతో గెలిచినట్లు పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పని చేస్తూ ఆశయాలను నెరవేర్చ డానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పార్వతి గౌడ్, మాజీ మహిళ సమైక్య అధ్యక్షురాలు జ్యోతి,మండల అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు రామన్ గౌడ్,మాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,బస్వరాజు గౌడ్,టీచర్ నరసింహా గౌడ్, వజగౌని వెంకటయ్య గౌడ్,బునియాదిపురం మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్,కంచిరావుపల్లి శ్యామ్ సుందర్ గౌడ్,కోటీశ్వర్ గౌడ్, బాలగౌడ్,కృష్ణయ్య గౌడ్, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ లో ఘనంగా పాపన్న గౌడ్ జయంతి

### హాజరైన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి




**నారాయణఖేడ్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** పట్టణంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నడీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ధారం శంకర్ సెట్,మాజీ ఎంపీటీసీ పండరి నాథ్, ముక్తపూర్ మాజీ సర్పంచ్ సంజు పటేల్, ముదిరాజ్ శంకర్, అంజయ్య గౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి కాడెద్దు మృతి



**అడ్డగూడూరు, ఆగస్టు 18 (నిఘా న్యూస్) :** అడ్డగూడూరు మండల పరిధిలోని ఆజీం పేట గ్రామం లో ఆదివారం కాడి ఎద్దు ప్రమాద వశాత్తు బావిలో పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం ఆజీంపేట గ్రామానికి చెందిన నోముల పిచ్చయ్య అనే రైతు పత్తి చేనులో గుంటుక తోలి రోజువారీగా మేతకు తోలుకెళుండగా దారి పక్కనే ఉన్న బావిలో ఎద్దు కాలు జారిపడి మృతి చెందిందని బాధిత రైతు బోరున విలపించాడు. ఎద్దు విలువ సుమారు 65 వేల విలువ ఉంటుందని, ప్రభుత్వం నిరుపేద రైతును ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరారు.

# రాజ్యాధికారంలో బహుజనుల భాగస్వామ్యం ఉండాలి



**ఉప్పల్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** ఉప్పల్ ఆదర్శ్ నగర్ లోగల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద 374 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా నేర్ధం బాలయ్య నేర్ధం భాగ్యలక్ష్మి చారిటబుల్ సేవా సంస్థ చైర్మన్ నేర్ధం భాస్కర్ గౌడ్ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న పూర్తిగా బహుజనులు రాజ్యాధికారంలో వారి భాగస్వామ్యం ఉండాలని వారు ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా మంత్రులుగా వారి కుల ప్రాతిపదికన వారి వాటాలు వారు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఆనాడు రజాకారులని ఎదిరించి ఖిలా షాపూర్ గోల్కొండ రాజుగా పాపన్న కావడం ఆ స్ఫూర్తిని తెలంగాణ రాష్ట్రంలో బహుజనులు రాజకీయ చైతన్యాన్ని తెచ్చుకొని ఉన్నప్పుడే నిజమైన పాపన్న వారసులుగా చెప్పడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమానికి పాపన్న సేన సత్యరాజ్ గౌడ్, బూత్కూర్ నవీన్, పంజాల శ్రవణ్ గౌడ్, అయిలి మధు గౌడ్, వంగాల వెంకటేష్ గౌడ్, ఇందనురు రవీందర్ గౌడ్,బూడిద జహంగీర్ గౌడ్,మల్లం నరేష్ గౌడ్, వంగా రాజు గౌడ్, వంగ రమేష్ గౌడ్ ఆడేపు ప్రదీప్ నేత, అశోక్ ప్రజాపతి, మధు, శ్రీకాంత్ గౌడ్, కొల సురేష్, నాగు సత్యనారాయణ, పొట్లూరి నర్సింహ, మరపక సాయిలు, హమీద్, కట్ట వీరారెడ్డి, రాజు గోపాల్ రెడ్డి, అల్ పార్టీ నర్సింగ్, చిలుకా నగర్ గౌడ సంఘం నాయకులు, అన్ని పార్టీల నాయకులు, బడుగు బలహీన వర్గాలు, సబ్బండ వర్గాల నాయకులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్వాయి పాపన్న

### పీడిత జనాల కోసం వీరోచిత పోరాటం

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** బడుగు బలహిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న అతని పోరాట పటిమను అందరు ఆదర్శంగా తీసుకోవాలని పరిశ్రమల మౌలిక సదుపాయాల చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి ఉత్సవాలను వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో కలక్టర్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి అండదండలు లేకుండా బడుగు కులాలను ఏకం చేసి భూస్వాములు, మొగల్ సామ్రాజ్యం లో శిస్తుల రూపంలో పన్నుల వసూల్ చేస్తూ ప్రజలను పీడిస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని పేర్కొన్నారు. జిల్లల్లో పరిశ్రమల మౌలిక వసతి సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శమని నియుడని పేర్కొన్నారు. బడుగు బలహీనవర్గాల ఐక్యత, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజ రాణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, గౌడ సంఘం నేతలు, ఆశన్న గౌడ్ రమేష్ గౌడ్ నక్క నాగరాజుగౌడ్ ప్రభు గౌడ్, వివిధ సంఘాల నాయకులు కోన వేణు మాణిక్యం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**తూప్రాన్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** మూడు వందల ఏళ్ల క్రితమే మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజన వర్గాల కోసం పోరాటం చేసిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్ దోపిడి దారులను అంత మొందించి దొరల పాలనకు చరమగీతం పాడిన మహాత్ముడు పాపన్నగౌడ్. ఏఒక్క కులానికో, ఏఒక్క వర్గానికో కాకుండా అన్ని కులాలను కలుపుకుపోయి బహుజన రాజ్య స్థాపనకు కృషి చేసిన అధినేత పాపన్న. కొన్ని వందల సంవత్సరాల క్రితమే గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు తూప్రాన్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ. జయంతి వేడుకలను జరుపుకున్నారు. సందర్భంగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు 15వ వార్డ్ కౌన్సిలర్ రామునిగారి శ్రీశైలం గౌడ్, ఆర్.నాగరాజు గౌడ్, భూమన్నగారి నందమ్ గౌడ్, సహదేవ్ గౌడ్, ఆర్.శివశంకర్ గౌడ్, చిన్న లింగ మల్లికార్జున్ గౌడ్, భూమన్నగారి జానకిరామ్ గౌడ్, రామునిగారి మహేశ్ గౌడ్, జంగంపేట శ్రీధర్ గౌడ్ కానుకుంట యాదగౌడ్ చిన్నలింగ్ కార్తీక్ గౌడ్, నాగారాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో కాంగ్రెస్ బలోపేతానికి కృషి



**నాచారం, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ కమిటి నియామక కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తాండ్ర శ్రీకాంత్ రెడ్డి ఉపాధ్యక్షులుగా దొంతి మధుసూదన్ రెడ్డి, విక్టరీ జోష్ సంయుక్త కార్యదర్శిగా వి.శ్రీనివాస్ నిర్వాహక కార్యదర్శిగా బ్రహ్మ చారిని నియమిస్తూ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ నియామక పత్రాలని అందజేశారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ మల్లాపూర్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి -బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి బెల్లం శ్రీనివాస్ రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.సద్గుణ రావు జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి ఉప్పల్ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కోయలకొండ రాజేష్ మల్లాపూర్ ఎస్ సి సెల్ అధ్యక్షులు యెడల మనోహర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు బి.సంపత్ గౌడ్ జి.వినీష్ యాదవ్ ఎం.జయంత్ గౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మీయ బంధానికి ప్రతీక రక్షా బంధన్



**పెబ్బేరు, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** అక్కా తమ్ముళు ్ళ, అన్నా చెల్లెల్ల ప్రేమానురాగాలు, ఆత్మీయ బంధానికి రాఖీ పండుగప్రతీక. అక్కా చెల్లెళ్ళ తమ అనురాగ ఆప్యాయతలను దారాలుగా పెనవేసి, రాకీగా మలిచి శ్రావణ పౌర్ణమి రోజున అన్నాదమ్ముల చేతి కట్టే మహెూత్తరమైన పండుగ రక్షా బంధన్. మానవీయ సంబంధాలను మరింత పెంచే సోదర ప్రేమకు ప్రతిరూపంగా నిలిచే రక్షా బంధన్ పండుగ నేడు జరగునుంది. నాటి నుంచి నేటి హైటెక్ యుగంలోను కేవలం అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్లకే పరిమితం కాకుండా కుల మతాలకు అతీతంగా సోదరులుగా భావించే ప్రతి ఒక్కరి చేతికి ఆడపడుచు రాఖీని కట్టి ఈ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోనున్నారు. తన సోదరులు నిండు నూరేళు ్ల సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ అక్కా చెల్లెలు రాఖీ అనే రక్షణ కవచాన్ని కట్టనుండగా తన అక్కా చెల్లెలు మెట్టినింట్లో జీవితాంతం అష్టాఐశ్వార్యాలతో సుఖంగా జీవించాలంటూ అన్నా దమ్ములు దీవించనున్నారు. సోదరులకు శుభం కలగాలని ఎద్దుల కరుణశ్రీ మున్సిపల్ చైర్మన్ పెబ్బేరు రాఖీ పండుగ రోజున సోదరులకు శుభం కలగాలని కోరుకుంటాం. రక్త సంబంధానికి ఇది ప్రతీకగా నిలుస్తుంది. ఆయురారోగ్యాలను, పెంచడమే కాకుండా కుటుంబ సభ్యులందరు ఒకచోట చేరుకోవడానికి దోహద పడుతుంది. రాఖీ పండుగ సోదరి, సోదరుల అనుబంధానికి ప్రతీక. ఆప్యాయతలను పెంచుతుంది. రక్షా బంధన్ రక్త సంబంధీకుల మధ్య ఆనందాన్ని నింపుతుంది. సోదరులంటే ఆత్మీయత.అన్ని సందర్భాలో సంరక్షకులుగా నిలుస్తారు. ఏ కష్టం వచ్చినా 'మేమున్నాం' అంటూ ముందుంటారు. ప్రతి విషయంలోనూ ధైర్యాన్ని ఇస్తారు. రాఖీ పండుగ ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి ఆడపడుచు లందరికి పండగే.

# రక్షాబంధన్ అన్నా చెల్లెల్ల సంబంధానికి ప్రతీక

### బిజెపి జాతీయ నాయకులు రామచందర్ రావు





**హైదరాబాద్, ఆగస్ట్ 18 (నిఘా న్యూస్):** రక్షాబంధన్ అనేది భారత దేశంలో అన్నా చెల్లెలు బంధాన్ని గుర్తుచేసే అతి పవిత్రమైన వేడుక అని మాజీ శాసనమండలి సభ్యులు బిజెపి జాతీయ నాయకులు రామచంద్ర రావు అన్నారు. ఈ మేరకు ఆదివారం నేషనల్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన రక్షాబంధన్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు స్వయం కృషితో ఫ్యాషన్ ప్రపంచంలో అద్భుతమైన అవకాశాలని అందుకోవాలని ఈ ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు ఈ కోర్సులో చాలా అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని దీని వినియోగించు కోవాలని తెలియజేశారు. విద్యార్థులు స్వయంగా చేసిన రక్షాలను వచ్చిన అతిథిలకు, అధ్యాపకులకు కట్టి నేను నీకు రక్ష మీరు నాకు రక్షణ మనందరం కలిసి దేశానికి రక్షా అని ఒకరికొకరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామచందర్ రావుకి ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ రక్షాబంధన్ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంత అద్భుతమైన కార్యక్రమానికి విద్యార్థులు స్వయంగా చేసిన రాఖీలను సందర్శించి విద్యార్థుల నైపుణ్యతను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్ ప్రేమ్ మహేందర్ రెడ్డి, ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ శర్మ, కుమార్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్, అనిత ఈ కార్యక్రమానికి అధ్యక్షులు సంస్థ చైర్మన్ గీతా, డైరెక్టర్ కన్నబోయిన రాము యాదవ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**పెబ్బేరు, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బాల్ రెడ్డి కుమారుడు వివాహానికి, పెబ్బేరు పట్టణానికి చెందిన అంగన్వాడి కార్యకర్త రాధమ్మ కుమారుడు వివాహ వేడుకలో ఆయన పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, వేణుగోపాల్, లక్ష్మణ్, గోల్డ్ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ ఐదవ డివిజన్ కాంగ్రెస్ కార్యవర్గం



**నాచారం, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** మల్లాపూర్ ఐదవ డివిజన్ అధ్యక్షులు కప్పార సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ సభ్యులుగా మల్లాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీగా శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కోయగుర బాలరాజు, వైస్ ప్రెసిడెంట్ గా మధుసూదన్ రెడ్డి, జానీ, జోష్, వర్మ, జాయింట్ సెక్రటరీ లుగా వి.శ్రీనివాస్, జఫ్ఫార్ ప్రభాకర్ రెడ్డి, ఆర్గనైజర్ సెక్రెటరీ చారి సెక్రెటరీ గా రుపెందర్ రెడ్డి లను, ఎస్ సి సెల్ డివిజన్ అధ్యక్షులు మనోహర్ సమక్షంలో వైస్ ప్రెసిడెంట్ గా నందులాల్, లక్ష్మీ కన్వీనర్ గా సతీష్, జాయింట్ సెక్రటరీ గా సాయిని నియమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ జమీల బేగం, బెల్లం శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు ఫాసిఉద్దీన్ సద్గుణ రాజేష్, సంపత్ వినీష్ యాదవ్ జయంత్ సోనీ నజమా మహిళ జనరల్ సెక్రటరీ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మహిళా సెల్ నూతన కార్యవర్గం



**మల్లాపూర్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మహిళ సెల్ డివిజన్ అధ్యక్షులు శైలజ సమక్షంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా సనా, వైస్ ప్రెసిడెంట్ అఖిల, వర్కింగ్ ప్రెసిడెంట్ గా లావణ్య జాయింట్ సెక్రటరీ గా సునీత ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా ఇస్రత్ భానులను నియమించారు. ఈ సందర్భంగా మహిళా డివిజన్ అధ్యక్షురాలు శైలజ మాట్లాడుతూ మహిళా విభాగాన్ని మరింత పతిష్టం చేసేందుకే పూర్తి స్థాయిలో కమిటీ నియమించినట్లు వెల్లడించారు వెల్లడించారు. మహిళ కమిటీ సభ్యులందరూ ఐక్యంగా నిలిచి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్ళేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ జమీల బేగం, బెల్లం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి మైనార్టీ అధ్యక్షులు ఫాసిఉద్దీన్ సద్గుణ రాజేష్ సంపత్ వినీష్ యాదవ్ జయంత్ సోనీ నజమా మహిళ జనరల్ సెక్రటరీ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



**పెబ్బేరు, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎన్నికలు కొనసాగుతున్నాయి ఎన్నికల్లో పెబ్బేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న రాజేష్ ను భారీ మెజారిటీతో గెలిపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో పట్టుదలతో రోజువారి కార్యక్రమాలతో ముమ్మర ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు రాములు యాదవ్,బెర్కి అంజి, మండల ఎస్సి సెల్ నాయకులు దారపోగు వెంకటేష్, నరేష్, రమేష్ యువ నాయకులు యూత్కాంగ్రెస్ ఎన్నికల్లో పట్టుదలతో పని చేస్తున్నారు. రాజేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని రంగాపురం గ్రామంలో ముమ్మర ప్రచారాలతో విన్నవిస్తున్నారు.

## రాష్ట్ర గవర్నర్ కు రాఖీ కట్టిన కార్పొరేటర్



**రామంత పూర్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** రాఖీ పౌర్ణమి సందర్భంగా ఉప్పల్ లోని శిల్పారామం లో ఆదివారం జరిగిన రాఖీ పండుగ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీ వాణి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వైద్యుల నిరసనకు సంఘీభావంగా ప్రజా సంఘాలు

**పీలేరు, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** కోల్‌కతా లోని ఆర్.జే కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ దారుణ హత్యకు వ్యతిరేకంగా అన్నమయ్య జిల్లా, పీలేరు పట్టణంలో వైద్యులు నిరసన తెలిపారు. వైద్య నిపుణులకు రక్షణ లేకపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నేతృత్వంలోని వైద్యులు శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు ప్రైవేట్ ఆసుపత్రులు పాటించిన బంద్ విజయవంతమైంది. అనేక ప్రజా సంఘాలు వైద్యుల నిరసనకు సంఘీభావంగా నిలిచాయి. అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి దారుణమైన అత్యాచారానికి గురై ప్రాణాలు కోల్పోయిన మహిళా వైద్యురాలికి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ నుండి ఆర్.టీ.సి బస్టాండ్ మీదుగా గాంధీ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి ఐక్యత బలానికి ప్రతీకగా మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీలేరు ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్, కార్యదర్శి వై.పవన్ కుమార్, కోశాధికారి బి.ఈశ్వర సురేంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యుల భద్రత, రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని పిలుపునిచ్చారు. మహిళా వైద్యురాలిపై దారుణమైన దాడి, అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరాన్ని వారు నొక్కి చెప్పారు. మహారాష్ట్ర లేబర్ యూనియన్ నాయకురాలు జమీలా బేగం మాట్లాడుతూ చిన్న పిల్లల నుండి 80 సంవత్సరాల ముదుసలి మహిళలపై అత్యాచార సంఘటనలు రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయని ఆందోళనను వ్యక్తం చేసారు. మహిళా మంత్రులకు విజ్ఞప్తులు చేసినా ఫలితం శూన్యమని, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా ప్రాణాలను రక్షించే వైద్య నిపుణులు ఎదుర్కొంటున్న అభద్రతను ఎత్తిచూపి, విచారం వ్యక్తం చేశారు. మహిళలు వైద్యులకు ప్రత్యేకంగా రక్షణ కల్పించే తక్షణ ఆవశ్యకతను జమీలా బేగం నొక్కి చెప్పారు. మహిళా వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను బహిరంగ ఉరిశిక్షతో శిక్షించాలని ప్రజా సంఘ నాయకులు తుమ్మల ధరణికుమార్, పాలకుంట శ్రీనివాసులు డిమాండ్ చేశారు. హేమలత అనే గృహిణి మాట్లాడుతూ సమాజంలోని బాలికలు మరియు మహిళల భద్రతపై భయాన్ని వ్యక్తం చేస్తూ పునర్జన్మ ప్రసాదించే వైద్యులకు మెరుగైన రక్షణ అవసరమని అన్నారు. పై కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శ్రీలత, డాక్టర్ నాగవేణి, డాక్టర్ మంజుల, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్



శ్రీనివాస్, డాక్టర్ సోమశేఖర్ రెడ్డి, డాక్టర్ శివయ్య, డాక్టర్ కరీముల్లా, డాక్టర్ హరీష్ డాక్టర్ వసీం, ప్రైవేటు వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ గుప్తా, శశిభూషణ్ రెడ్డి, దంత వైద్యులు రామ్మోహన్ రెడ్డి, డాక్టర్ అదీప్, విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ రాజా సాబ్, డాక్టర్ శ్వేత, డాక్టర్ శశిధర్ రెడ్డి, డాక్టర్ సందీప్, డాక్టర్ శ్రమంత్ కుమార్ రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ శరీంతాజ్, పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్




యూనియన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఏ.లక్ష్మీనారాయణ, హెడ్ నర్సులు, నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, థియేటర్ సిబ్బంది, జి.డి.ఏ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది, ఏఐవైఎఫ్ నాయకుడు వెంకటేష్, భారతీయ అంబేద్కర్ సేన, కోర్ సంస్థ సభ్యురాలు రాజమ్మ, మేము సైతం సమాజం కోసం అధ్యక్షులు షాహిన్ షా, ముస్లిం జేఏసి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



డాక్టర్.ఏ.ఎస్.రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఆరోగ్యశ్రీ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలను పరిష్కరించాల్సిందిగా వారు కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం తో మాట్లాడి తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ సిబ్బంది ఈశ్వరి భాయ్ హరి బాబు సుమన్ సంధ్య రాణి తదితరులు పాల్గొన్నారు.

*-మౌలాలి, ఆగస్టు 18 (నిఘా న్యూస్):*

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ వర్ధంతి వేడుకలు



**మేడ్చల్, ఆగస్ట్ 18 (నిఘా న్యూస్):** భారత దేశ ప్రజలకుఅందరూ ఏమి ఇచ్చిన ఋణము తీర్చుకోలేని నిజమైన మహాత్యాగం చేసిన గొప్ప నాయకుడు సుభాష్ చంద్రభోష్ అని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జాకట అన్నారు. మేడ్చల్ మున్సిపల్ 3వ వార్డు అత్వేలి లో ని సుభాష్ చంద్రబోష్ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ అధ్యక్షులు కొండం ఆంజనేయులు ఆధ్వర్యములో విగ్రహానికి పూలమాల వేసి ఘనంగానివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ ప్రధానకార్యదర్శి జాకటప్రేమ్ దాస్, జిల్లా నాయకులు హరిబాబు రెడ్డి, ఓబీసీ బీజేపీ నాయకులు వడ్ల వెంకటేష్ చారి, కుర్మా ఈశ్వర్, బీజేపీ నాయకులు రొయ్యపల్లి శ్రీనివాస్ గౌడ్, దర్శనాల కృష్ణ, బాబు గౌడ్, బూత్ అధ్యక్షులు సురేష్, బీజేపీ నాయకులు శ్రవణ్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి సైనికుడికి సైనిక్ రత్న అవార్డు

### మార్పు సంస్థ చైర్మన్ గురప్ప నాయుడు



**చంద్రగిరి, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** పాకాల మండలం గాదంకి పంచాయతీ బతిన వారిపల్లికి చెందిన బట్టు బాలశేఖర్ రెడ్డి సైనిక దళంలో పనిచేశారు. మాస్ అసోసియేషన్ ఫర్ రూరల్ పూర్ సంస్థ చైర్మన్ గుర్రప్ప నాయుడు ఆధ్వర్యంలో దేశ సేవ చేసిన విశ్రాంత సైనికులను, సాంస్కృతిక కళాకారులను గుర్తించి ఆదివారం విశ్వం హైస్కూల్ లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.వీరికి సైనిక రత్న,ప్రశంసా పత్రం ఇచ్చి,శ్యాలువాతో కప్పి సన్మానించారు.78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో భాగంగా దేశానికి సేవలు అందించిన వారిని గుర్తించి సత్కరించారు.

## నూతన జంటకు నేతల ఆశీస్సులు



**నారాయణఖేడ, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ కొత్తపల్లి గ్రామానికి చెందిన కే .సంగయ్య కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శెట్కార్. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ క్రై. సంగయ్య క్రై.శ్రీశైలం కురుమ భూమేష్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పబ్బులపై ఎక్సైజ్ దాడులు

**హైదరాబాద్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాల్లో ఉన్న 25 పబ్బు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఏకకాలంలో దాడులు జరిపారు. ఎక్సైజ్ డీజీ కమలాసన్ రెడ్డి ఆధ్వర్యంలో 25 బృందాలు పబ్లలో సోదాలు జరిపారు. వీకెండ్ కావడంతో కిక్కిరిసి ఉన్న కస్టమర్లకు డ్రగ్స్ టెస్ట్ నిర్వహించారు. ఒకేసారి పెద్ద ఎత్తున దాడులు జరగడం ఇదే మొదటి సారి. డ్రగ్స్ పూర్తిగా పోయే వరకు దాడులు కొనసాగుతాయని కమలాసన్ రెడ్డి స్పష్టం చేశారు.

## కాకతీయ పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు

**కరీంనగర్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని 11వ డివిజన్ కట్టరాపూర్ లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ఆదివారం ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతికుమార్ ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు కామారపు ప్రసాద్ సంపత్ విద్యార్థులకు రాఖీ పౌర్ణమి పండుగ విశిష్టతను, పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ పండుగ రోజున అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముల్లు ఒకరికొకరు రాఖీ కట్టుకొని, ఆడబిడ్డలు అందరూ వారి సోదరులను ఆశీర్వదించుకుంటూ నీకు నేను రక్ష, నాకు నువ్వు రక్ష,మనిద్దరం మన దేశానికి, ధర్మానికి, సంస్కృతికి రక్ష అని అనుకుంటూ రక్షబంధనం జరుపుకోవాలని వివరించారు. అలాగే పాఠశాలలో కూడా బాల బాలికలందరూ సోదర సోదరీమణుల భావంతో మెలగాలని, ఒకరికొకరు ఏ విషయంలోనైనా సోదర సోదరీమణుల భావంతోనే పరస్పరం సహకరించుకోవాలని వివరించి బాల బాలికలందరికీ రాఖీ కట్టించడం జరిగింది. ప్రతి సంవత్సరం పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు చాలా




ఘనంగా నిర్వహించుకుంటామని, ఈ రాఖీ పౌర్ణమి విశిష్టతను, ప్రాముఖ్యతను విద్యార్థులందరికీ తెలిసే విధంగా పురాణ కథలను నాటకాల రూపంలో ప్రదర్శించి విద్యార్థులందరికీ తెలపడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని - విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అనుభవం నేర్పిన పాఠాలు విలువైనవి

- బదిలీపై వెళ్తున్న.. పోలీసులకు అభినందన సభ
- హాజరైన మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి




**ఉప్పల్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ పోలీస్ స్టేషన్లో సీఐ ఎలక్షన్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులకు ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేశారు. ఏసిపి చక్రపాణి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉప్పల్ పోలీస్ స్టేషన్ నుండి బదిలీ వెళుతున్న అధికారులను శాలువాతో సన్మానం చేసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ చక్రపాణి మాట్లాడుతూ మనం ఎక్కడ పనిచేసిన మనం మంచి గుర్తింపు తెచ్చుకోవాలని, సీనియర్ అధికారులు చెప్పిన విషయాలను గ్రహించాలని ఎన్నో అనుభవిస్తే గాని మనకు చెబుతారని అన్నారు. తన సర్వీసు 30 సంవత్సరాలు పూర్తి అయిందని, ఈ సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బదిలీ అయిన అధికారులు ఒక్కొక్కరు వారి అనుభవాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ గవర్నమెంట్ ఉద్యోగం అంటనే బదిలీలు ఉంటాయని ఎక్కడైతే మనం పని చేస్తామో అక్కడ మనల్ని గుర్తుపెట్టుకునేలా ఉండాలని అన్నారు.డి ఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ వెళ్తున్న అధికారులకు ఆత్మీయ వీడ్కోలు తెలుపుతూ ఈ స్టేషన్ కు వచ్చిన పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటాము

### ఆర్ పిఐ (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.పిట్ట వరప్రసాద్



**గోకవరం, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** సూరంపాలెం సంఘటనపై సమగ్ర దర్యాప్తు కై నిజ నిర్ధరణ కమిటీ గా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు పిట్టా వరప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కే.అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు పి కళ్యాణ్ రామ్ లతో కలిసి ఆదివారం గ్రామాన్ని సందర్శించి బాధితులు, సాక్షులు, గ్రామస్తులతో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. అనంతరం వరప్రసాద్ మాట్లాడుతూ గండేపల్లి మండలం పి సూరంపాలెం గ్రామంలో ఆగస్టు 15వ తేదీ సాయంత్రం 6 గంటల ప్రాంతంలో దళిత యువకుడు దిమ్మల సందీప్ (18) మెయిన్ రోడ్డు ప్రక్కన నిలబడి ఉన్నాడని, కాపు కులానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్ పై వస్తు మోటార్ సైకిల్ వెనక కూర్చున్న తోట వెంకన్న చేతి కర్ర సందీప్ కు బలంగా తగిలింది బాధతో విలవిల లాడుతూ చూసుకొని వెళ్లొచ్చు కదా కళ్ళు కనిపించడం లేదా ఎంత గట్టి దెబ్బ తగిలిందో అన్నాడు. దానికి ఆగ్రహించిన నాకే కళ్ళు కనిపించడం లేదని ప్రశ్నిస్తావా అని తన చేతిలో ఉన్న కర్రతో బలంగా సందీప్ భుజం పై కొట్టి, ప్రక్కన కాలువలోకి తోసివేసినాడు. దెబ్బలు తిన్న సందీప్ తన తండ్రికి ఫోన్లో విషయం తెలియజేసాడు. సందీప్ తండ్రివచ్చి ఎందుకు సార్ అనవసరంగా నా కొడుకుని కొట్టారు ఇది మీకు ధర్మం కాదు అని మాట్లాడుతుండగా, అటుగా వచ్చిన ముమ్మిడివరపు అరుణకుమార్ గొడవలు ఎందుకు అనిసర్ది చెప్పి పంపించేసాడు. అక్కడి నుంచి వెళ్లిపోయిన కాపు కులస్తులు తమ పేటకు వెళ్లి దాదాపు 100 మందిని వెంటబెట్టుకుని కర్రలు చేత పట్టుకుని సెంటర్ లో గుమి గూడరు అని అన్నారు. అప్పటికే గండేపల్లి పోలీసులు గ్రామానికి వచ్చి ఉన్నారు. ఈ సందర్భంగా నిజనిర్ధారణ కమిటీ నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 15 రాత్రి జరిగిన దాడి ఎఫ్ ఐ ఆర్ లో హత్యయత్నం సెక్షన్ చేర్చాలని డిమాండ్ చేశారు.డాక్టర్స్ సమ్మె కారణంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందక బాధపడుతున్న దిమ్మల సందీప్, ముమ్మిడివరపు, అరుణ్ కుమార్, చెల్లె సుధాకర్, జంగం లోవ బాబు, కలవల కుమార్, బచ్చల సోమరాజులకు ప్రభుత్వమే ప్రయివేట్ ఆసుపత్రి లో మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అలాగే ఈ సమగ్ర నివేదికను సోమవారం కలెక్టర్, ఎస్.పి.లకు అందించి బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటమన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు...

## హైడ్రా తరహా వ్యవస్థను ఏర్పాటు చేయాలి



**హైదరాబాద్, ఆగస్ట్ 18 (నిఘా న్యూస్):** ఒక ఆక్రమణ జరిగితే కొద్దిపాటి నష్టమే జరుగుతుందని, కానీ పర్యావరణానికి హాని తలపెడితే సర్వ వ్యవస్థకే తీవ్ర నష్టం జరుగుతుందని, అలాంటి పర్యావరణ పరిరక్షణకు "హైడ్రా" తరహా వ్యవస్థ ఏర్పాటు చేయాలని "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ " తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారం కౌన్సిల్ అధ్యక్షుడు ఎస్సీహెచ్ రంగయ్య మీడియాతో మాట్లాడుతూ చెట్ల పరిరక్షణ కోసం "వాల్టా" యాక్ట్, ప్లాస్టిక్ నియంత్రణకు మైక్రాన్ నియంత్రణ జీవోలు, పరిశు భ్రత కోసం మున్సిపాలిటీ విభాగం ఉన్నా ఆయా అధికారుల ఉదాశీనత మొత్తంగా పర్యావరణానికి పెనుశాపంలా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. శాఖల మధ్య సమన్వయం లేక అనేక పర్యావరణ సమస్యలు నిత్యం భయపెడుతున్నాయన్నారు. చెట్లు విచ్చలవిడిగా నరికినా పట్టించుకునే అధికారి లేరని, రసాయనాలు చెరువుల్లో, జలాశయాల్లో వదిలినా గుర్తించే వ్యవస్థ లేకుండా పోయిందని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. నెల రోజుల క్రితం ఏర్పాటైన హైడ్రా అనేక అద్భుతాలు చేస్తోందని, కమీషనర్ గా ఐపీఎస్ అధికారి రంగనాధ్ చెరువుల ఆక్రమణపై చేస్తున్న దాడులు, చెరువుల పరిరక్షణకు చేస్తున్న కృషి సామాజిక భావజాలికులను ఉత్తేజితులను చేసేలా ఉన్నాయని, అందుకు కారణం ఆ వ్యవస్థకు ప్రభుత్వం కల్పించిన అధికారాలు కూడా కావచ్చని, ఆరకమైన బలమైన వ్యవస్థను పర్యావరణ పరిరక్షణ కోసం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను కోరారు. తక్షణమే స్పందించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



బాగ్ అంబర్ పేట్ డివిజన్ బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వంజరి రవీందర్ ఆధ్వర్యంలో స్థానిక రెడ్ బిల్డింగ్ చౌరస్తా వద్ద దివంగత సర్దార్ పాపన్న గౌడ్ 374వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నేమూరి సాంబశివ గౌడ్, నాయకులు డాక్టర్ హరి చరణ్, ఈఎస్. ధనుంజయ, అజయ్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, మల్లేష్, చుక్క జగన్, భాస్కర్, దేవరుప్పల రమేష్, నాగరాజ్ చారి, వెంకటేష్ గౌడ్, చిట్టి బాబు, నర్సింగ్ రావు, వీరేందర్ గౌడ్, పూర్ణచంద్ గౌడ్, శివకుమార్, బాలకృష్ణ గౌడ్, గుగ్గిల శీను, సాయి ఠాగూర్ రఘు చారి, షరీఫ్ తదితరులు పాల్గొని సర్దార్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

*-బాగ్ అంబర్ పేట్, ఆగస్ట్ 18 (నిఘా న్యూస్):*

## ఘనంగా సర్ధార్ పాపన్న గౌడ్ జయంతి



**దమ్మపేట, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** దమ్మపేట మండల కేంద్రంలో గౌడ వీధి లో గల గౌడ సంక్షేమ సంఘం కార్యాలయం నందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతిని ఘనంగా నిర్వహించారు, పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, దమ్మపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారా ప్రసాద్, మేరీ సంఘం నాయకులు రావెల్లి అజయ్ కుమార్, వాల్మీకి నాయకులు ఉల్వల రాములు, గొల్ల సంఘం సభ్యులు పాకనాటి శ్రీనివాసరావు, ముదిరాజ్ సంఘం సభ్యులు పిట్టల సతీష్, నవీన్, గౌడ పెద్దలు అత్తిలి శ్రీనివాసరావు, దమ్మపేట గౌడ సంక్షేమ సంఘం పెద్దలు, సభ్యులు గౌడ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేశ్వరం నూతన ఎస్ఐ కి సన్మానం



**లోకేశ్వరం, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** పోలీస్ స్టేషన్లో నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదివారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ మండల అధ్యక్షుడు ఎం.ఆంజనేయులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మోడం శంకర్, శ్రీరాములు, దండే రమేష్, అంబకంటి శ్రీనివాస్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## వెన్ను చూపని వీరుడు నేతాజి



**విశాఖపట్నం, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్రాన్ని ఇస్తాను అంటూ స్వతంత్ర భారతావని కోసం పోరాడిన కీర్తి కిరీటం నేతాజీ సుభాష్ చంద్రబోస్. భారత్ కు అ యుదాలతో పోరాడటం తెలుసని ప్రపంచానికి చాటి చెప్పిన దేశాలు స్వేచ్ఛ వాయువుల కోసం వీర మార్గంలోనూ బ్రిటీషర్లతో పోరాడుదాం అని పిలుపునిచ్చిన మహావీరుడు సాయుధ పోరాటంతో స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి ఆచరణలో పెట్టిన యోధుడు ఆ మహోన్నత శిఖరానికి ఇదే మా నివాళి.

## గాయత్రి దేవాలయానికి భూమి పూజ

### హాజరైన బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్





**బోడుప్పల్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని గాయత్రీ నగర్ లో శ్రీ గాయత్రీ సాహితీ శక్తి పంచాయతన దేవాలయం నిర్మాణ పనులకు బోడుప్పల్ మేయర్ ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటి మేయర్ తోపాటు ఏడవ వార్డు కార్పొరేటర్ లతా రెడ్డి, రామ చంద్ర రెడ్డి బోడుప్పల్ కార్పొరేటర్లు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నేతలు హాజరైనారు. ఆహుతులకు దేవాలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

## బహుజన యోధుడు సర్దార్ పాపన్న గౌడ్

### మాజీ ఎంపీటీసీ సీక సాయి గౌడ్



**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 18 (నిఘా న్యూస్):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజన రాజ్యాధికార పోరాట యోధుడని తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడని లష్కర్ గూడ మాజీ ఎంపీటీసీ సీక సాయి గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆదివారం అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని లష్కర్ గూడా గ్రామంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీక సాయికుమార్ గౌడ్, గౌడ సంగం అధ్యక్షులు సర్వీ పోచయ్య గౌడ్, సంగం జనరల్ సెక్రటరీ మునకుంట్ల దర్శన్ గౌడ్, గ్రామ పెద్దలు అల్లి బిక్షపతి యాదవ్, తూర్పునూరి జంగమయ్య గౌడ్, సిద్దగోని రవి గౌడ్, సిద్దగోని జంగమ్మయ్య, మాజీ వార్డ్ సభ్యులు మునకుంట్ల శ్రీధర్ గౌడ్, ఇరుగు యాదయ్య,పొగాకు గిరీష్ గౌడ్, అర్.కే.లింగం గౌడ్, ఎండి అసిఫ్,గంగని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్ల నిరసన



**విశాఖపట్నం, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** కలకత్తాలో ప్రభుత్వ వైద్యశాల పీజీ విద్యార్థిని పై జరిగిన సంఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ఈ సంఘటనకు పాల్పడిన మానవ మృగాలను తక్షణమే ఉరి తీయాలని స్టీల్ ప్లాంట్ ఎల్ ఎన్ డి సి సెంటర్ వద్ద ఆదివారం జూడాలు వియ్ వాంట్ జస్టిస్ అని నినాదాలు చేశారు. వాళ్లకు సంఘీభావంగా ఉక్కు కార్మికులు మద్దతుగా నిలిచారు.

## బెలుం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



**కొలిమిగుండ్ల, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని బెలుం గ్రామంలో నూతనంగా ఎమ్మార్పీఎస్ జెండా కట్టను ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం నాడు ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శివ నారాయణ, తోళ్ల నాగాంజనేయులు, మందా విజయ్ కుమార్, గోపాల్ గారి దస్తగిరి, వెంకటేష్, ఇంకా ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి, మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఇటీవల ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టులో తీర్పు రావడంతో ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శంకరంపేటలో పోచమ్మ గుడికి భూమి పూజ



**నారాయణఖేడ్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** శంకరంపేట ప్రియాంక కాలనీలో కాలనీ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించబోతున్న పోచమ్మ గుడి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోల సంజీవ రెడ్డి. ఈ కార్యక్రమంలో నర్సింహ రెడ్డి నారాయణ్ గౌడ్ సుభాష్ గౌడ్ గంగిరెడ్డి విఠల్ రెడ్డి పరందములు,డాక్టర్ ఫణి దండు పోచయ్య ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తోబుట్టువుల ప్రేమకు రక్షాబంధన్ ప్రతీక



**ఖమ్మం, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** సోదర, సోదరీమణుల ప్రేమకు ప్రతిరూపంగా రాఖీ నిలుస్తుందని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలకు నామ నాగేశ్వరరావు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. అన్న చెల్లెళ్ల అనుబంధం గురించి మాటల్లో చెప్పలేమన్నారు. తోబుట్టువుల మధ్య ప్రేమానుబంధాలకు రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. అక్కా చెల్లమ్మలందరికి రాఖీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళల కోసం బతుకమ్మ చీరెలు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. 17వ లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్‌లోనూ, బయటా బిఆర్ఎస్ ఎంపీలు పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# ఘనంగా గడి మైసమ్మ తల్లికి బోనాలు





**మేడ్చల్, ఆగస్ట్ 18 (నిఘా న్యూస్):** శ్రావణ మాస బోనాల పండుగ సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని గడి మైసమ్మ తల్లి దేవాలయం, శ్రీ శ్రీ శ్రీ కోటగడ్డ మైసమ్మ తల్లి దేవాలయం ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బోనాల ఉత్సవాల్లో భాగంగా గడి మైసమ్మ తల్లి,కోటగడ్డ మైసమ్మ తల్లి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పోరేషన్ త్రిసభ్య కమిటీ సభ్యులు,చార్టర్డ్ అకౌంటెంట్ సిఏ రెడ్డంగారి నవీన్ రెడ్డి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందాడి శివా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,వేముల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు అని అన్నారు. గడి మైసమ్మ తల్లి,కోటగడ్డ మైసమ్మ తల్లి అమ్మవార్ల ఆశీస్సులతో మేడ్చల్ మున్సిపాలిటీ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఆ తల్లి చల్లని దీవెనలు ప్రజలందరికీ లభించాలని ఆకాంక్షిస్తూన్నానని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు రంగరాజు రాములు,తాళ్ళపల్లి శివ కుమార్ గుప్తా,నర్సింగ్ రావు ముదిరాజ్,వెంకట్ గుప్తా,రాజు రెడ్డి,రామ్ సింగ్,ఓంకార్ కురుమ,రాజు ముదిరాజ్,రఘురాం కురుమ,రాము,మహేష్,గౌర్ల కృష్ణ కురుమ,మద్ది నాగేష్ యాదవ్,వినోద్,జీతయ్య,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ కార్యదర్శి లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,యూత్ కాంగ్రెస్ నాయకులు ఉదయ్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరదా రెడ్డి,బర్ల సంతోష్ ముదిరాజ్,సుదర్శన్ రెడ్డి,పత్తి శంకర్,ఉదండపురం సత్యనారాయణ,రామన్నగారి సంతోష్ గౌడ్,ధాత్రిక లింగం వంజరి,గర్దాస్ నరేందర్,మోనార్క్,అనిల్ కుమార్,నర్సింగ్ రావు,ఆంజనేయులు,శ్రీనివాస్ మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మేడ్చల్ పట్టణ ప్రజలు, నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ టీచర్లు లేక.. బడికి దూరం అవుతున్న విద్యార్థులు



**తాండూరు, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** చదువుకునే వయసులో ఉర్దూ బోధన లేక విద్యార్థులు బడికి దూరం అవుతున్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో గత 10 సంవత్సరాల క్రితం జిల్లా పరిషత్ ఉర్దూ మాధ్యమం ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు వందమంది విద్యార్థులతో ఉర్దూ విషయంతో పాటు అన్ని విషయాలలో విద్యాబోధన సాగేదని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తెలుపుతున్నారు. అయితే గత కొన్ని సంవత్సరాల నుండి విద్యాశాఖ ఉన్నత అధికారులు పూర్తిస్థాయిలో ఉర్దూ ఉపాధ్యాయులను నియమించక పోవడంతో సంవత్సరానికి కొంతమంది చొప్పున విద్యార్థుల శాతం ఉర్దూ మాధ్యమం పాఠశాలకు దూరం అవుతూ వచ్చారు. ఒక ఉర్దూ ఉపాధ్యాయురాలితో ఉర్దూ బోధన కొనసాగేది. అయితే గత సాధారణ బదిలీలలో ఉన్న ఒక ఉర్దూ ఉపాధ్యాయురాలు సైతం బదిలీపై వెళ్లారు. 27 మంది బాలికలతోనే ఈ ఉర్దూ మాధ్యమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొనసాగుతుంది. ప్రధానోపాధ్యాయులు అరుణా జ్యోతి ఆధ్వర్యంలో ఆంగ్ల మాధ్యమం ఉపాధ్యాయులు నాగజ్యోతి, తెలుగు ఉపాధ్యాయులు మహేశ్వరి విద్యార్థులకు విద్య బోధనను అందిస్తున్నారు. ఉర్దూ బోధన లేకుండానే విద్యాబోధన కొనసాగుతున్న పరిస్థితి దాపురించిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలల నుంచి ఉర్దూ బోధించే ఉపాధ్యాయులు లేక ఉన్న విద్యార్థినిలు పాఠ్యాంశాలను అర్థం చేసుకోలేక, బడికి దూరం కాకుండా చదువు అర్థం కాక ఏమి చేయాలో తెలియక సతమతమవుతున్నారు. ఈ విషయంపై ప్రధాన ఉపాధ్యాయులు అరుణ జ్యోతి తో సంప్రదించగా విద్యా శాఖ ఉన్నత అధికారులు ఉర్దూ ఉపాధ్యాయులను త్వరలో నియమిస్తామని తెలుపుతున్నారని పేర్కొన్నారు. కాని ఉర్దూ ఉపాధ్యాయులను పాఠశాలలో నియమిస్తేనే విద్యార్థులకు బోధన అర్థమవుతుందని, తద్వారా వారు ఉన్నత చదువులకు చేరుకుంటారని స్పష్టం చేశారు. ఏది ఏమైనప్పటికిని ఉర్దూ మాధ్యమం పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయులను త్వరలో భర్తీ చేసి ఉన్న విద్యార్థినిలను బడికి దూరం చేయకుండా ఉన్నత విద్యాశాఖ అధికారులు కృషి చేస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.

# పాలకుర్తిలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**పాలకుర్తి, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి మండల గౌడ సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు మాటూరి యాకయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీ ఫోరం మండలం అధ్యక్షులు విస్నూర్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గిరగాని కుమార్ గౌడ్, (మాజీ సర్పంచ్), ఎఫ్ ఎస్ సి ఎస్ బ్యాంకు వైస్ చైర్మెన్ కారుపోతుల వేణు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గౌడ జన హక్కుల సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మూల వెంకటేశ్వర్లు గౌడ్, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్, మాజీ ఎంపీపీ లు కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గూడ దామోదర్ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పోశాల వెంకన్న గౌడ్, జిల్లా కార్యదర్శి నలమాస రమేష్ గౌడ్, గౌడజన హక్కుల సమితి మండలం అధ్యక్షుల పొడిశెట్టి వెంకన్న గౌడ్, మాజీ ఎంపీటీసీలు కమ్మగాని పరమేశ్వర్ గౌడ్, బొమ్మగాని మానస భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న కలల కన్నా బహుజన రాజ్యాధికారం దిశగా అడుగులు వెయ్యాలని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం నిర్మించాలని డిమాండ్ చేశారు.

# కూకట్ పల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం






**కూకట్ పల్లి, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** కూకట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-2004 విద్యాసంవత్సరంలో, పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం మూసాపేట్ లోని దేవి గ్రాండ్ హెరిటల్ లో ఘనంగా నిర్వహించారు. కూకట్ పల్లి హై స్కూల్ లో చదువుకున్న రోజుల్లోని గత జ్ఞాపకాల్ని గుర్తు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యనభ్యసించే రోజులే రోజులని ఆ విలువైన రోజులు మళ్ళీ రావని విద్యార్థులు తమ మన సులోని మాటలను వ్యక్తపరిచారు. వారు చేసిన అల్లర్లు ఆడిన ఆటలు పాడిన పాటలు ఉపాధ్యాయులు తమకు పాటలను వివరించిన విధానాన్ని ఎన్నటికీ మర్చిపోలేము అని కొనియాడారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు మొమెంటులు అందజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 సంవత్సరాలు పూర్వ విద్యార్థులు అయిన మిమ్మల్ని ఇప్పుడు ఇలా చూస్తూ ఉంటే మాకు కూడా పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని అన్నారు ఇలా మీరందరూ మా ముందు ఇలా కూర్చొని ఉంటే ఇంకా మేము మీకు పాఠాలు బోధిస్తున్నాము అన్న భావన కలుగుతుంది అన్నారు. మిమ్మల్ని ఈ స్థాయిలో చూస్తుంటే గర్వంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ మంచి స్థాయిలో ఉన్నందుకు సంతోషపడుతున్నామన్నారు. విద్యార్థి విద్యార్థినులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చిన్న పిల్లల మాదిరిగా మారి ఆట పాటలతో సంతోషంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి శాలువా కప్పి సత్కరించారు. మేము ఈ స్థాయిలో ఉన్నామంటే మీరు మాకు బోధించిన విద్యాభ్యాసం నేర్పిన పద్ధతులు కారణమని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణ లీల విజయమ్మ, కృష్ణారెడ్డి వెంకట్ రెడ్డి, శ్యామలాదేవి, తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# అడ్డ గూడూరులో కొవ్వొత్తుల ప్రదర్శన

- దోషులను తక్షణమే ఉరితీయాలి
- విద్యార్థి సంఘం నాయకులు అరవింద్ నరేష్ గోపి



**అడ్డగూడూరు, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** కొలకత్తాలో జూనియర్ డాక్టర్ ఆర్జీ కర్ ఆసుపత్రి మౌమిత అత్యాచార సంఘటనపై అడ్డగూడూరు మండల కేంద్రంలో ఆదివారం పలు విద్యార్థి సంఘం నాయకులు బాలెంల అరవింద్, గూడెపు నరేష్, దప్పు గోపి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ హత్యాచారం చేసి, హత్య చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి బహిరంగ ఉరిశిక్ష తీయాలని డిమాండ్ చేశారు. కోవొత్తులతో నినాదాలు చేసుకుంటు దైవంతో సమానం అయిన డాక్టర్ వృత్తిలో ఉన్న వారికే దేశంలో రక్షణ లేదంటే దేశం దేశ ప్రజలు ఎటూ వెళుతున్నారో తెలియడం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరమేష్ గూడెపు,గజ్జెల్లి రవి,తాళ్ళపల్లి క్రిష్ణ, బాలెంల అయోధ్య,గూడెపు పరమేష్,దప్పు బాబు ఏలిజాల ప్రవీణ్, పయ్యావుల మత్స్యగిరి తుప్పత్తి నరేష్,పరిగేలా మహేష్, దప్పు పూర్ణచందర్, గూడెపు నవీన్,గూడెపు గోవర్ధన్,మెతుకు చింటు,గుజ్జ రాజు, బాలెంల దుర్గా ప్రసాద్,బాలెంల బన్ని,బాలెంల సిద్దు,బాలెంల శివాజీ, మంద మనీందర్, మంద చిన్నా,గజ్జెల్లి రాహుల్,ఎలిజాల అరుణ్,పెరుమాండ్ల బన్ని, ఎలిజాల నిఖిల్,గూడెపు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరుల స్మశాన వాటికను అభివృద్ధి చేయండి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం



**మల్కాజిగిరి, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ మౌలాలీ డివిజన్ వడ్డెర కులస్తులకు చెందిన స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి సమస్యను వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా వడ్డెర స్మశాన వాటికలో కావలసిన సదుపాయాల కోసం ప్రతిపాదనలు చేయాలని అధికారులను ఆదేశించారు. వెంటనే స్మశాన వాటికలో పేరుకు పోయిన చెత్తను తొలగించాలని సూచించారు. వెనకబడిన వడ్డెర కులం ఆర్థికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉన్నదని, ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో వడ్డెర కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంఘం ఉపాధ్యక్షుడు గండికోట కుమార్, మౌలాలి అధ్యక్షుడు నర్సింగ్ రావు, కోశాధికారి రమేష్ సలహాదారుడు చంద్రయ్య తదితరులున్నారు.

## పోలీస్ కమిషనరేట్ లో.. సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని కమీషనరేట్ పోలీసు కార్యాలయం నందు మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గురించి ఆయన చేసిన తిరుగుబాటు గురించి చర్చించి, అతని గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇతర పోలీస్ అధికారులతో పాటు, సీపీఓ కు చెందిన మినిస్టీరియల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇటిక్యాలలో గంజాయి పట్టివేత



**లక్షెట్టి పేట, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** లక్షెట్టిపేట పట్టణంలోని ఇటిక్యాల ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితులను పట్టుకొని పోలీసు స్టేషన్ కు తరలించడం జరిగిందని ఆదివారం ఎస్సై సతీష్ తెలిపారు. నిందితుల వద్ద నుండి 250 గ్రాముల గంజాయి, 2బైకులు, 2 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందితుల వివరాలు ముత్తినేని చంద్రమౌళి, తిమ్మాపూర్, ఆర్బాస్ ఖాన్, బల్లర్పూర్. మహారాష్ట్రకు చెందిన ఇద్దరి పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చడం జరిగిందన్నారు. ముందస్తు సమాచారం మేరకు ఎస్సై-2 పనాస రాజయ్య పోలీస్ సిబ్బంది కలిసి మాటు వేసి పట్టుకున్నారని అన్నారు. మహారాష్ట్ర బల్లర్పూర్ నుండి మన ప్రాంతానికి గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిసిందని మన ప్రాంతంలో మరి కొంతమందికి కూడా గంజాయి సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. పూర్తి విచారణ జరుగుతుందని ఆయన పేరొన్నారు. గంజాయి విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. ఎంతటి వారైనా పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండుకు పంపడం జరుగుతుందని సిఐ అల్లం నరేందర్ తెలిపారు.

## సమస్యలను పరిష్కరించాలని ప్రజారోగ్య సిబ్బంది విజ్ఞప్తి



**కాప్రా, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గం పరిధి ప్రజారోగ్య సిబ్బంది సమస్యలు, ఇబ్బందులపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ ప్రజారోగ్య సిబ్బంది సమస్యలు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఈశ్వరి భాయ్ హరి బాబు సుమన్ సంధ్య రాణి తదితరులు పాల్గొన్నారు.




పాలకుర్తి మండలం వల్మిడి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భీమయ్య కుమార్తె వివాహం పాలకుర్తి మండల కేంద్రం లోని బృందావన్ గార్డెన్ లో జరగగా ఈ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు మాజీ మంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

*-పాలకుర్తి, ఆగస్ట్ 18 (నిఘా న్యూస్):*

# ఢిల్లీ పర్యటనలో.. పోలవరం నిధులపైనే చంద్రబాబు దృష్టి

### ముగిసిన చంద్రబాబు ఢిల్లీ పర్యటన

**అమరావతి, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మూడు రోజుల హస్తిన పర్యటన ముగిసింది. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టుపైనే చంద్రబాబు తన హస్తిన పర్యటనలో ఫుల్ ఫోకస్ చేశారు. ఈ ప్రాజెక్టు భవితవ్యంపై ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఢిల్లీ పెద్దల నుంచి చంద్రబాబుకు ఎలాంటి హామీ వచ్చిందన్న అంశం ఏపీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తాజా ఢిల్లీ పర్యటనలో రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై సీఎం చంద్రబాబు సానుకూల ఫలితాలను సాధించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పోలవరం, అమరావతి ప్రాజెక్టులే అజెండాగా, ఆయన ఢిల్లీ పర్యటన సాగింది. అందులోనూ అత్యంత సమస్యాత్మకంగా, చిక్కుముడిగా మారిన పోలవరం ప్రాజెక్టుపైనే సీఎం దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. ఫైనల్ డీపీఆర్ సిద్ధం కాలేదు గైడ్ బండ్, డయా ఫ్రమ్ వాల్ నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయి. తాజాగా సమీక్షించిన అంతర్జాతీయ నిపుణుల బృందం మార్పులు కూడా సూచించింది. వీటన్నింటినీ సెట్ చేయాలంటే అంత వీజీ కాదు. అందుకే, స్వయంగా రంగంలోకి దిగారు చంద్రబాబు. రాబోయే రెండు సీజన్లలోపు డయాఫ్రమ్ వాల్ నిర్మాణాలు పూర్తి చేయాలన్న లక్ష్యంతో అందుకు తగ్గట్టు నవంబర్ నుంచి పోలవరం పనులు పునఃప్రారంభించాలని నిర్ణయించారు. అయితే, కేంద్రంతో కలిసి రాష్ట్రం కూడా నిర్మాణ బాధ్యతలని ముందుకు తీసుకెళ్లాలన్న ఆలోచనతో ఉన్నట్టుగా అర్థమవుతోంది. డయాఫ్రం వాల్ నిర్మాణం ఖర్చు ఎంత నిర్మించేది ఎవరు ఎప్పటి లోపు పూర్తవుతుంది మిగతా పోలవరం ప్రాజెక్టు పూర్తవడానికి ఎంత సమయం పట్టొచ్చు. ఇలాంటి చాలాఅంశాలకి సంబంధించి పరిష్కార మార్గాలపై చంద్రబాబు తీవ్ర కసరత్తే చేస్తున్నారు. అమరావతికి సంబంధించి రూ.15వేల కోట్ల రుణాన్ని ఇప్పిస్తామని ఇటీవల బడ్జెట్‌లో కేంద్రం చెప్పడంతో వాటికి సంబంధించిన నిధుల విడుదల, వాటి వినియోగానికి సంబంధించి ప్రణాళిక అమలుపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసిన చంద్రబాబు పోలవరంపై మాత్రం మరింత ఎక్కువ దృష్టి పెడుతున్నారు. కాకపోతే, అనుకున్నంత ఈజీగా అక్కడ పరిస్థితులు కనిపించడం లేదు. అందుకే, వీలైనంత తొందరగా ప్రాజెక్టు పనులు ప్రారంభించేలా ప్రణాళిక వేసుకున్న చంద్రబాబు తాజా 3రోజుల ఢిల్లీ పర్యటనలోనూ ఈ అంశంపై చాలా పురోగతి సాధించినట్టుగా అర్థమవుతుంది. పోలవరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన డయాఫ్రం వాల్ నిర్మాణంపైనే ప్రస్తుతం చంద్రబాబు ఫోకస్ పెట్టారు. సమయం, డబ్బు ఆదా కావాలంటే కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణ బాధ్యతలు పాత ఏజెన్సీకే ఇవ్వాలన్న ఆలోచనతో ఉన్నారు. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్, సీడబ్ల్యూసీ, పీపీఏ అధికారులతో గంటకుపైగా సమావేశమైన ఆయన నవంబరు నుంచి ప్రారంభమయ్యే పనులను, సీజన్ నష్టపోకుండా పూర్తిచేసేందుకు సహకరించాలనీ, డిజైన్లను ఆమోదించి ముందుకెళ్లేలా చూడాలని కోరారు. నిర్మాణ సంస్థను మార్చొద్దని సీడబ్ల్యూసీ, పీపీఏ గతంలో హెచ్చరించినా గతప్రభుత్వం



వినకపోవడం వల్లే ఈ నష్టం వచ్చిందని అధికారులు చెప్పడంతో మేఘా నిర్మాణ సంస్థతోనే పనులు చేయించాలని చంద్రబాబు డిసైడైయ్యారట. 2022లో డయాఫ్రం వాల్ దెబ్బతిన్నప్పుడు మరమ్మతులకోసం టెండర్లు పిలిస్తే%౫% 29వేల చదరపు మీటర్ల వాల్ పనులను 390కోట్లతో చేయడానికి పాత కాంట్రాక్ట్ సంస్థ సంసిద్ధత వ్యక్తంచేసింది. ఇప్పుడు కొత్త డయాఫ్రం వాల్ 73వేల క్యూబిక్ మీటర్ల పని చేయాలి. మరి, నాటి ధరలతో, అదే ఏజెన్సీతో పనులు కొనసాగిస్తే నిర్మాణం ఆలస్యం కాకుండా ఉంటుందని అధికారులంతా అభిప్రాయపడ్డారట. ప్రభుత్వంపై అదనపు భారం పడకూడదన్న ఉద్దేశంతో పాత ఏజెన్సీ మేఘాతోనే పనులు కొనసాగించాలన్న అభిప్రాయం ఈ సమావేశంలో వ్యక్తమైందని అధికార వర్గాలు చెబుతున్నాయి. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి, ఇంతవరకు రెండో డీపీఆర్‌ను కేంద్రం ఖరారు చేయలేదు. 2014-19 మధ్య చంద్రబాబు హయాంలో 55,656 కోట్లకు కేంద్రజలసంఘం ఆమోదించింది. తర్వాత రివైజ్డ్ కాస్ట్ కమిటీ 47,725.74 కోట్లకు సిఫార్సు చేసింది. ఆ నిధులను ఇంతవరకు కేంద్రం ఆమోదించలేదు. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో తొలిదశ నిధులు అంటూ 41.15 మీటర్ల స్థాయి పునరావాసాన్ని, భూసేకరణను, కట్టడాలు, కాలువల విషయంలో యథాతథ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని 31,625 కోట్ల రూపాయలకు కేంద్ర జలసంఘం సిఫార్సు చేసింది.

## బాల్య వివాహాలను అరికట్టండి

### తల్లిదండ్రులకు ఏఎస్ఐ గిరిజ హెచ్చరికలు





**తిరుపతి, అగస్ట్ 18 (నిఘా న్యూస్):** బాల్య వివాహాలను తల్లిదండ్రులు అరికట్టాలని ఏఎస్ఐ గిరిజ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పద్మావతి మహిళా యూనివర్సిటీలో నిర్వహించిన తల్లిదండ్రులు, విద్యార్థులతో ఆమె కౌన్సిలింగ్ లో ఆమె మాట్లాడుతూ ప్రతి తల్లి తండ్రి తమ పిల్లలను బాగా చదివించి వారిని ఉన్నత స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన తరువాతనే ఆడపిల్లలకు వివాహం జరిపించాలని అలా కాకుండా బాల్యవివాహాలు జరిపిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు ఎలా మెలుగుతున్నారు సెల్ ఫోన్లలో ఏమేమి వెబ్ సైట్లు చూస్తున్నారో పరిశీలించాలన్నారు. ప్రతిరోజు పిల్లలతో కొంత సమయం గడపాలన్నారు. చాలాచోట్ల ఆడపిల్లలను బెదిరించి వారిని లైంగికంగా వేధిస్తున్నారని అలాంటి వారిని గుర్తించి మాకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## అక్రమ రవాణా, అసాంఘిక శక్తులను అణచి వేయండి

### పోలీస్ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే అమర్



**పలమనేరు, అగస్ట్ 18 (నిఘా న్యూస్):** పలమనేరు నియోజకవర్గం శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని పలమనేరు అర్బన్ మరియు రూరల్, వి.కోట, గంగవరం మండలాలకు చెందిన సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ లతో ఆదివారంఆయన సమావేశం అయ్యారు. పలమనేరు ప్రాంతం కర్నాటక, తమిళనాడు సరిహద్దు కావడంతో అక్రమ రవాణా కార్యకలాపాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నందున దాన్ని కట్టడి చేయాలనీ ఆయన తెలియజేసారు. ప్రశాంతతకు మారుపేరైన పలమనేరులో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారెవరైనా ఉపేక్షించవద్దని అందుకు తమ వైపు నుంచి పోలీస్ శాఖకు పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఇక అసాంఘిక శక్తులను అణిచి వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానంగా గంజాయి రవాణాను పూర్తి స్థాయిలో కట్టడి కావాలన్నారు. అదేవిధంగా పలమనేరు పట్టణం, వి.కోటలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో సీఐ లు మురళీ మోహన్ నరసింహ రాజు ప్రసాద్, సోమశేఖర్ రెడ్డి లు ఉన్నారు.

## తప్పు చేసిన వాళ్ళు శ్రీవారి శిక్షను తప్పించుకోలేరు

### తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, అగస్ట్ 18 (నిఘా న్యూస్):** టిటిడి పరిపాలన భవనంలోని ఇంజినీరింగ్ విభాగంలో జరిగిన అగ్నిప్రమాదం ఘటనను అధికారులను అడిగి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలుసుకున్నారు. ఆదివారం ఉదయం ప్రమాద సంఘటనాన్ని పరిశీలించేందుకు వెళ్ళిన ఎమ్మెల్యేకు ఆధారాలు చెదిరిపోతాయని పోలీసులు, విజిలెన్స్ అధికారులు తెలపి ఘటన మొత్తాన్ని వీడియో ద్వారా వివరించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీవారి పాలనా నిర్వహణకు గుండెకాయవంటి టిటిడి పరిపాలనా భవనంలో అగ్నిప్రమాదం జరగడం దురదృష్ట కరమని అన్నారు. ఇంజినీరింగ్ విభాగంలోని బైపాస్ రోడ్ల ను పర్యవేక్షించే డిఈ కి సంబంధించిన ఫైళ్ళు మాత్రమే దగ్ధం కావడం పలు సందేహాలకు తావిస్తోందని ఆయన చెప్పారు. గత ఐదేళ్ళ పాలనలో ఇంజినీరింగ్ పనుల్లో జరిగిన అవకతవకలకు సంబంధించి పలువురికి విజిలెన్స్ తాఖీదులు జారి అయిన నేపథ్యంలో ఈ ఘటన జరగడం దురదృష్టకరమని ఆయన అన్నారు. పోలీసుల దర్యాప్తు కొనసాగుతోందని ఈ దర్యాప్తులో నిజానిజాలు భయట పడుతాయని ఎమ్మెల్యే తెలిపారు. తప్పు చేసిన వాళ్ళు సాంకేతిక కారణాలతో చట్టం నుంచి తప్పించుకున్నా శ్రీవేంకటేశ్వర స్వామి శిక్ష నుంచి మాత్రం తప్పించుకోలేరని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు నరసింహ యాదవ్, కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ, రవి నాయుడు, ఊట్ల సురేంద్ర నాయుడు, ఆర్సీ శ్రీనివాసులు,జగ్గా, లక్ష్మీ, రవి తేజా నాయుడు జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, బాజ్జీ, వెంకటేష్, మునస్వామి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల అభివృద్ధికి.. 70 కోట్లు కేటాయించండి

### మంత్రి కోమటిరెడ్డిని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్

### తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశం

**పటాన్ చెరు, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** పటాన్ చెరు నియోజకవర్గంలో రహదారులను విస్తరించడంతో పాటు, మరమ్మత్తు పనులకు నిధులు కేటాయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డిని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని మంత్రి నివాసంలో కలిసి, వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు రోడ్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన పరిశ్రమలు ఉండటంతో పాటు ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండటంతో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని దీంతో వివిధ కాలనీల ప్రజలు, ఈ ప్రాంతంలో ఉన్న ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు నిత్యం ప్రమాదాలబారిన పడుతున్నారని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా పటాన్ చెరు నుంచి శంకర్ పల్లి వరకు ఉన్న డబుల్ లైన్ రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించాలని ఇందుకోసం 70 కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు. కిష్టారెడ్డిపేట నుంచి దౌల్తాబాద్ వయా రామేశ్వరబండ రోడ్డును సింగిల్ లైన్ నుంచి డబుల్ లైన్లుగా విస్తరించేందుకు 5 కోట్ల రూపాయలు, పటాన్ చెరు నుంచి మల్కాపూర్ రోడ్డు రిపేర్లకు 5.25 కోట్లు, బీహెచ్ఈఎల్ మొయిన్ గేటు నుంచి ఎన్.హెచ్-9 వయా వెలిమెల రోడ్డు రిపేర్లకు 2.1 కోట్లు,



గుమ్మడిదల నుంచి నూతనకల్ వయా కనుకుంట రోడ్డు విస్తరణకు 6.82 కోట్లు, రూపాయలను కేటాయించాలని శివనగర్ నుంచి కంజెర్ల రోడ్డు విస్తరణకు రెండు కోట్ల రూపాయలను మంజూరీ చేయాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్ధన పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రతిపాదనలకు తక్షణం అంచనాలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులు, విస్తరణ విషయంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతుందని మంత్రి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

## పాలకుర్తిలో ఘనంగా ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**పాలకుర్తి, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సంక్షేమమే పరమావధిగా, సేవా కార్యక్రమాలతో నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల మన్ననలు పొందిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ లు పాల్గొని కేక్ కట్ చేసి ఝాన్సీ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఝాన్సీ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.విద్య వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ పేద విద్యార్థులను ఆదుకునేందుకు వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమం కోసం మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల





మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, తొర్రూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ప్రసాద్ రెడ్డి, జయపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయి కృష్ణ, నలమాస రమేష్ గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, బైకాని ఐలేష్ యాదవ్, గాదెపాక భాస్కర్, మాదాసు హరీష్, బండిపెల్లి మనమ్మ, నాయకులు చిలువేరు కృష్ణమూర్తి, అనుముల మధుకర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి సలీం తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పుల తడకగా తెలంగాణ డీఎస్సీ పరీక్షలు

### ప్రాథమిక 'కీ'లో లెక్కలేనన్ని దోషాలు

**హైదరాబాద్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి ఇటీవల ఆన్‌లైన్ విధానంలో రాత పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. జులై 18 నుంచి ఆగస్టు 5 తేదీ వరకు ఈ పరీక్షలు జరిగాయి. మొత్తం 2,79,957 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో 2,45,263 మంది (87.61) పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక ఆన్సర్ కీ కూడా ఇటీవల విడుదలైంది. అయితే ఆన్సర్ కీలో పలు ప్రశ్నలకు సమాధానలు తప్పుగా ఉన్నట్లు నిపుణులు గుర్తించారు.రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్'కు సంబంధించిన ప్రశ్నకు సమాధానంగా ఈ చట్టం ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యకు సంబంధించినది ఆన్సర్ కీలో సమాధానం వచ్చింది. ప్రతిష్టాత్మకమైన డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో ఈ ప్రశ్నకు ఇచ్చిన సమాధానం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. పైగా ఈ ప్రశ్నకు ఆప్షన్లుగా ఆర్టీఐ యాక్ట్, ఆర్సీఐ యాక్ట్, ఆర్టీఈ యాక్ట్, ఆర్‌పీడబ్ల్యూడీ యాక్ట్ అని ఇచ్చారు. వాస్తవానికి ఒక్క ఆర్టీఐ యాక్ట్ తప్ప మిగతా చట్టాలన్నింటిని ప్రత్యేకావసరాలు గల వారి కోసం రూపొందించారు. కానీ విద్యాశాఖ అధికారులు మాత్రం ఆర్‌పీడబ్ల్యూడీ యాక్ట్ ఈ ప్రశ్నకు సరైన సమాధానంగా ఇచ్చారు. ఇది తప్పు అని అభ్యర్థులతోపాటు నిపుణులు ఆరోపిస్తున్నారు. అలాగే ఎ డి హెచ్ డిపూర్తి రూపం 'అటెన్షన్ డెఫిసిట్ హైపర్యాక్టివిటీ డిజాస్టర్' కాగా, బదులుగా మాస్టర్ 'కీ'లో మాత్రం 'ఆటో డెఫిసిట్ హైపర్యాక్టివిటీ డిజాస్టర్' సరైన సమాధానంగా ప్రకటించారు. ఇలాగే డీఎస్సీ ప్రశ్నపత్రాల్లో ఒకే పేపర్‌లో ఏకంగా 18 వరకు తప్పులున్నట్టు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా స్పెషల్ ఎడ్యుకేషన్(స్కూల్ అసిస్టెంట్) పరీక్ష మాస్టర్ 'కీ'లో 160 ప్రశ్నలకు ఇచ్చిన ప్రాథమిక కీలో అత్యధిక తప్పులున్నాయని అభ్యర్థులు చెబుతున్నారు. ప్రశ్నపత్రం రూపకల్పనపైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. జీవో-4 ప్రకారం ఒక్కో విభాగం నుంచి 20 ప్రశ్నలు మాత్రమే ఇవ్వాల్సి ఉండగా.. ఒక్క లర్నింగ్ డిసెబిలిటీలో 35 వరకు ప్రశ్నలిచ్చినట్లు చెబుతున్నారు. తెలుగు గ్రేడ్-1 పరీక్ష 'కీ' లోనూ 5 ప్రశ్నలకు సమాధానాలు తప్పుగా ఇచ్చినట్లు అభ్యర్థులు వాపోతున్నారు. కాగా డీఎస్సీ ప్రాథమిక ఆన్సర్ 'కీ'పై అభ్యంతరాలు గుర్తిస్తే.. వాటిని ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉంది.అభ్యంతరాలు లేవనెత్తడం ద్వారా సరైన సమాధానాన్ని సూచించవచ్చు. ఇందుకు ఆగస్టు 20వ తేదీ వరకు అవకాశం ఉంటుంది. అవసరమైతే మెయిల్ లేదా ఫోన్ చేయవచ్చునంటూ విద్యాశాఖ ఇప్పటికే మెయిల్ అడ్రస్‌లతో పాటు, ఫోన్ నంబర్లను ఇచ్చింది.

## అణగారిన వర్గాల గొంతుక పాపన్న గౌడ్: తుంగతుర్తి

### ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**మేడిపల్లి, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ డిపో ముందు ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి ఉత్సవాలకు పి ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి హాజరై ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆ మహానుభావున్ని స్మరించుకుంటున్నామన్నారు. సర్దార్ పాపన్న సాహసంతో, ధైర్యంతో నిండిన పోరాట యోధుడుగా, సామాజిక న్యాయం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టారన్నారు. ఆయన చేసిన సాహసాలు, నాయకత్వం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం. తాను సమానత్వం, సత్యం, ధర్మం కోసం చేసిన కృషి నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. అన్యాయానికి, ఆచారం పేరుతో జరుగుతున్న అణచివేతకు ఎదురు నిలిచి, న్యాయం, సమానత్వం కోసం పోరాడిన మహానుభావుడు. ఆయన చేసిన సేవలు, తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. నిరుపేదలు, అణగారిన వర్గాల



గొంతుకగా నిలిచారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించటం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి గౌడ్, కార్పొరేటర్లు దేవేందర్ గౌడ్, లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు వేముల నాదం గౌడ్ బృందాకర్ గౌడ్, కొంపల్లి వెంకటేష్ గౌడ్, యాదగిరి గౌడ్, శారదా గౌడ్ నందిత గౌడ్ దంతూరి వెంకట్ గౌడ్, సోమేశ్ గౌడ్ బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలను కఠినతరం చేయాలి

### డాక్టర్ పై హత్యాచార దోషులను శిక్షించాలి




**తిరుపతి, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన నిర్భయ దిశ చట్టాలను కఠిన తరం చేసి మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అడ్డుకట్టు వేస్తూ అసలైన దోషులను గుర్తించి శిక్షించాలని టిటిడి మహిళ క్షురక వ్యవస్థాపక అధ్యక్షురాలు నారీ శిరోమణి, రాధాదేవి డిమాండ్ చేశారు. తిరుపతి గాంధీ విగ్రహం వద్ద ఆదివారం సాయంత్రం కొవ్వొత్తులు వెలిగించుకుని మహిళలు ఆటో డ్రైవర్లు శాంతియుతంగా నిరసన తెలియజేశారు. కలకత్తా ఆర్ జె కె ఆర్ ప్రభుత్వ వైద్యశాలలో జూనియర్ డాక్టర్ పై జరిగిన అత్యాచార ఘటనను ఖండిస్తూ ఆదివారం గాంధీ విగ్రహం వద్ద క్యాండిల్ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలోని ఇలాంటి సంఘటనలు జరిగినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. వైద్యో నారాయణ అంటూ వైద్యం చేస్తున్న జూనియర్ డాక్టర్లపై పైశాసకత్వాన్ని పరిరక్షించడం సిగ్గుచేటు అన్నారు.ఇదేనా మన గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యం అని ఒక మహిళ అర్ధరాత్రి ఒంటరిగా ఇల్లు చేరినప్పుడే నిజమైన స్వతంత్రం అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో పట్టపగలే పసిబిడ్డల కాడ నుంచి ప్రతి స్త్రీకి రక్షణ లేక పోతున్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా చట్టాలను కఠినంగా రూపొందించి అత్యాచారాలకు పాల్పడినటువంటి వారిపై కఠినంగా శిక్షించాలని ఆ శిక్షణ చూసి మరొకరు తప్పు చేయకూడదనే భావన కలగాలని అలాంటి కఠినమైన చర్యలను తీసుకొని శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీలత,జయంతి, వాణి,పార్వతి, వరలక్ష్మి, మహిళా సంఘాల నాయకులు సంతోష్ ఆటో డ్రైవర్లు పాల్గొని నిరసన తెలియజేశారు.

## 15మంది ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు



**తిరుపతి, అగస్ట్ 18(నిఘా న్యూస్):** ఎర్రచందనం దుంగల కోసం అడవిలోకి చొరబడుతున్న 15 మందిని టాస్క్ ఫోర్సు పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి సంచీలు, పిడి లేని గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ అధ్వర్యంలో ఆర్ఐ (రిజర్వుడు) కే.సురేష్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో ఆర్ఎస్ఐ వై.విశ్వనాథ్ టీమ్ తిరుపతి సమీపంలోని మంగళం నుంచి కరకంబాడి మీదుగా బాలపల్లి వైపు కూంబింగ్ చేసుకుంటూ వెళ్లారు. ఆదివారం ఉదయం టీఎన్ పాళ్యం సెక్షన్ కరకంబాడి సమీపంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి వైపున ఉన్న నిషేధిత అటవీ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు అడవిలోకి వెళుతూ కనిపించారు. వారని హెచ్చరించి చుట్టుముట్టగా కొందరు పారి పోయారు. అయితే 15మందిని అదుపులోకి తీసుకోగలిగారు. వారిని తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమనామత్తూరుకు చెందిన అరుల్ (26), ఆనందన్ గోపాల్ (26), సేతు అన్నామలై (27), జయమణి ((29), చక్రవర్తి (36), శివలింగం రామన్ (40), కుప్పుస్వామి కొలందై (28), రంజిత్ మాణిక్యం (24), కుప్పన్ గోవిందన్ (48), గోవిందరాజ్ అరుణాచలం (49), శివలింగం మొట్టియన్ (38), ఏలుమలై (42), సంతోష్ శెల్వరాజ్ (20), మహేంద్రన్ గోవిందన్ (29), జయవేల్ (26)లుగా గుర్తించారు. వీరి నుంచి 5 పిడిలేని గొడ్డళ్లు, ఒక బ్యాగ్ ను స్వాధీనం చేసుకున్నారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ రఫీ దర్యాప్తు చేస్తున్నారు.

## తమ బంజర భూమి కబ్జాకు యత్నం

### రుయాలో చికిత్స పొందుతున్న సరస్వతమ్మ

### తిరుపతి ప్రెస్ క్లబ్ ను ఆశ్రయించిన కూతుళ్లు






**తిరుపతి, అగస్ట్ 18 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా ఎర్రవారి పాలెం బోడగన్నపల్లి లోని సుమారు నాలుగు ఎకరాల భూమి మరియు కాల్ ఎకరా బంజరు స్థలాన్ని గతంలో తమ తల్లిదండ్రులకు నాలుగు దశాబ్దాల క్రితం అమ్మిన రఘునాథరెడ్డి చనిపోయాడని తెలిపారు. నేడు రఘునాథ్ రెడ్డి వారసుడు విజయ్ కుమార్ రెడ్డి రౌడీ మూకలతో కబ్జా చేయాలని ప్రయత్నించాడని, అడ్డుకున్న తన తల్లి సరస్వతమ్మ పై ఆదివారం ఉదయం దాడి చేశాడని ఆమె రుయా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నదని తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆమె కుమార్తెలు రెడ్డమ్మ, మధురవాణీలు ఆరోపణలు చేశారు.తిరుపతి ప్రెస్ క్లబ్ లో సాయంత్రం వారు మాట్లాడుతూ తన తల్లిదండ్రులు రిజిస్ట్రేషన్ చేసుకున్న ఈ భూమిని ఆన్ లైన్లో పెట్టని కారణంగా ఈ ఘాతుకానికి వడిగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ భూ బకాసురుల నుండి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను వేడుకున్నారు.

# జీవించే హక్కును కోల్పోతున్న ఆదివాసీలు





శ్రీకాకుళం, ఆగస్టు18 (నిఘా న్యూస్): శ్రీకాకుళం జిల్లా పలాస మండలం నీలావతి గ్రామంలో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకత్వంలో బహిరంగ సభ జరిగింది.ముందుగా వందలాది మందితో పురవీధుల్లో ర్యాలీ జరిగింది.ర్యాలీలో కగారా ఆపరేషన్ ఆపివేయాలి, ఆదివాసులపై జరుగుతున్న దమనకాండను నిలిపివేయాలి, ఆదివాసీల సంస్కృతిని కాపాడుదాం అని ప్రజా సంఘాలు నినాదాలు ఇచ్చి ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు తదనంతరం పలాస మండలం నీలావతిలో సభ ప్రారంభమైంది. సభకు అధ్యక్షులుగా పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పత్రి దానేస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆదివాసులపై జరుగుతున్న మారణ హెూమం, విధ్వంసానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉన్న పౌర ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసి ఈ ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఏర్పాటు చేయటం జరిగింది. హైదరాబాదులో రెండు రోజులు సభలు ముగిసిన తర్వాత మళ్లీ శ్రీకాకుళంలో సభ ఏర్పాటు చేయడం జరిగిందని మాట్లాడారు. ప్రధాన వక్తలైన ఆదివాసి పోరాటాల సంఘీభావ వేదిక రాష్ట్ర కన్వీనర్ అలాగే పౌర హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో ఆదివాసి జాతిని అంత మొందించడం కోసం నేడు పాలకుల ప్రయత్నం చేస్తున్నారని దీన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక సూత్రాలను పాలకులు ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన ఆదివాసుల హక్కులను 56 షెడ్యూల్ ఆచరణలో అమలు చేయట్లేదని తప్పుపట్టారు.దేశంలో అనేక రూపాలలో అన్ని రంగాలపై విధ్వంసం కొనసాగుతుందని జీవించే హక్కు ప్రమాదంలో పడిందని మాట్లాడారు. మనుషులమైన మనం ప్రతి ఒక్కరం ఆదివాసీలపై జరుగుతున్న దాడులను ప్రశ్నించాలని, పాలకులకు ప్రభుత్వాలకు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ ఆదివాసి పోరాటాల సంఘీభావ వేదిక దేశములో బుద్ధి జీవులు మేధావులు అన్ని వర్గాల ప్రజలతో ఏర్పడిన సంఘమని తెలియజేశారు. పిడిఎస్యు రాష్ట్ర నాయకులు వినోద్ మాట్లాడుతూ ఆదివాసి పోరాటాలను ఎత్తిపట్టాలని వాళ్ళ పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. దేశభక్తి ప్రధాన తంత్ర ఉద్యమం నాయకులు వీరస్వామి లక్ష్మణ్ భీమారావు, ప్రజా కళా మండలి రాష్ట్ర బాధ్యులు నీలకంఠం, ప్రజా కళామందిర్ బృందం ఆదివాసీల ప్రజలపై జరుగుతున్న మారణ కాండ పాటల రూపంలో వివరించారు. తర్వాత పిఓ డబ్ల్యు జిల్లా బాధ్యులు ఈశ్వరమ్మ, అమరుల బంధుమిత్రుల సంఘం జోగు కోదండరావు,సభలో పౌర హక్కుల సంఘ సభ్యులు పూర్ణచంద్రరావు, కృష్ణ, జోగారావు, పోలరావు, వైకుంఠం లక్ష్మణరావు, రామారావు, దానయ్య, పిండు వెంకటరావు, దేశభక్తి ప్రతాపంతుల ఉద్యమం నుండి లక్ష్మణరావు, భీమారావు, గంగయ్య, దుర్యోధన, పులారు దుర్యోధన పాల్గొన్నారు. ప్రజా కళా మండలి నీలకంఠ చిరంజీవి శ్రీకాంత్, మహిళా సంఘం అరుణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు. అమరుల బంధుమిత్రుల సంఘం కోదండరాం త్రిలోచనా ధనలక్ష్మి పాల్గొన్నారు.వివిధ రాజకీయ పార్టీల నుంచి ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాసువాగు రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

### డిప్యూటీ సీఎం భట్టితో కేఎల్ఆర్ భేటీ

### ప్రజాభవన్ లో నాదర్ గుల్ రైతులతో సమావేశం

**బాలాపూర్, ఆగస్టు18,(నిఘా న్యూస్):** కాసువాగు రైతులకు న్యాయం జరిగే వరకు తాను అండగా ఉంటానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఆయన ప్రజాభవన్ లో నాదర్ గుల్ కాసువాగు రైతులు భట్టిని కలిశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ ఈ విషయంలో ప్రభుత్వం సీరియస్ గా ఉందని, తప్పకుండా అన్నదాతలకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని, పోరాటం చేద్దామని భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ హయాంలో ఇచ్చిన భూములను మళ్లీ ఇందిరమ్మ రాజ్యంలో సాధించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు బొయపల్లి గోవర్ధన్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నాదర్ గుల్ కాసువాగు రైతులు పాల్గొన్నారు.

## మల్లవరంలో సూర్య దేవుని గ్రామోత్సవం



**గోకవరం, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** మల్లవరం గ్రామంలో సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి ఆధ్వర్యంలో ధార్మిక సభ్యులు గంధం నగేష్,పల్లెల పెంటయ్య,గోకాడ చిట్టిబాబు,మహంతి సూరిబాబు,భీరక శ్రీను నిర్వహణలో అంగరంగ వైభవంగా ఉషాపద్మిని ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది మహిళా భక్తులు పాల్గొని సూర్యదేవుని నామస్మరణతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా ఉపాధ్యక్షులు అక్షింతల రాజా మాట్లాడుతూ సర్వ దేవతాత్మకుడైన సూర్యనారాయణుని ఉపాసన ఫలితంగా జనులకు సమస్త గ్రహ దోషాలు తొలగి శాంతిమయ జీవనం పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లంగోరు పాపారావు,పల్లెల కొండ,అద్దేపల్లి సాంబశివ,ముక్కా సూర్యప్రకాష్,పడాల వెంకటేష్, మల్లూరి రాజా, మహిళా సత్సంగ భక్తులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి కాల్వలో కుక్కల స్వైర విహారం

### కుక్కల దాడిలో మహిళకు తీవ్ర గాయాలు



అడ్డగూడూరు, ఆగస్టు 18 (నిఘా న్యూస్): అడ్డగూడూరు మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఆదివారం పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. కుక్క దాడిలో బొమ్మగాని ఎల్లమ్మకు తీవ్రంగా గాయాలు కాగా చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. అలాగే బర్రెలను కూడా కరిచింది. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రధాన కూడళ్లలో గుంపులు గుంపులుగా సంచరిస్తూ స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇటీవల పలువురిపై దాడి చేసి గాయపరిచాయి. దీంతో స్థానిక ప్రజలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. పాఠశాలలకు వెళ్లే పిల్లలు, వ్యాపారులు భయంతో వణుకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

# శిల్పారామంలో రాఖీ సంబరాలు

### హాజరైన తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఎంపీ ఈటల రాజేందర్



**ఉప్పల్, ఆగస్టు 18(నిఘా న్యూస్):** రాఖీ పండగను పురస్కరించుకుని బిజెపి నాయకులు, ఎస్ జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుధాకర్ గాందే, సురక్ష భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలను ఆదివారం ఉప్పల్ లోని శిల్పా రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, గౌరవ అతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, వక్తలుగా వనవాసి కళ్యాణాశ్రమం అ.బా.ప్ర శిక్షణ కమిటీ సభ్యులు, రాష్ట్ర సంఘటన కార్యదర్శి జాతీయ సాహిత్య పరిషత్ ఎం. సూర్యనారాయణ మూర్తి, ప్రముఖ కవి, ఆధ్యాత్మిక, సామాజిక విశ్లేషకులు డాక్టర్. పి భాస్కర్ యోగి లు హాజరయ్యారు. ఫౌండేషన్ ఎస్ జి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుధాకర్ గాందే మాట్లాడుతూ మన పండుగలను, మన సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించుకోవడం మన కర్తవ్యంగా భావించాలి. రాఖీకి ఎంతో చారిత్రాత్మక నేపథ్యం ఉంది. మహాభారతంలో శ్రీకృష్ణుడు, ద్రౌపది మధ్య బంధం గురించి, ద్రౌపదిని కృష్ణుడు రక్షించాడనేది మనకు చరిత్ర తెలుపుతుంది. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న మన రాఖీ పండుగ వేడుకను సామూహికంగా నిర్వహించేందుకు ఎస్.జి ఫౌండేషన్ అండ్ సురక్ష భారత్ ఫౌండేషన్ ఎంతగానో శ్రమిస్తుంది. రక్షా బంధన్ కేవలం రక్తసంబంధీకులకే కాకుండా స్నేహితులు, బంధువులు, పొరుగు వారికి కడుతూ మనమంతా ఒక్కటే అనే సందేశాన్ని అందజేస్తుందని, ఇలాంటి వేడుకలను ఎస్జి ఫౌండేషన్, సురక్ష భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజంలోని కుటుంబ సమూహాలతో మన దేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా నిర్వహించేందుకు మా వంతు పాత్రను నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు. దేశ భక్తి, మన పండుగల చారిత్రాత్మక వారసత్వాన్ని, సంస్కృతిని ప్రజలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున తలపెట్టామని ఎస్ జి ఫౌండేషన్, సురక్ష భారత్ ఫౌండేషన్ నిర్వాహకులు గిరివర్ధన్ రెడ్డి, గడ్డం సాయి కిరణ్, సత్యనారాయణ, వెంకటరెడ్డి, డా. లోకేష్ వేముల, సుధాకర్, సుదర్శన్ రెడ్డి, కటుకూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న.. ప్రకృతి ఆరోగ్యంపై అవగాహన సదస్సు

### గాంధీ సంస్థల కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి



**మహబూబ్‌నగర్, ఆగస్ట్ 18 (నిఘా న్యూస్):** ఈనెల 24న ప్రకృతి ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఆరోగ్య పాలమూరు అందరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. మన వంటిల్లు వైద్యశాలగా అమ్మే డాక్టర్ గా ఆహారమే ఔషధముగా ఎలాగో తెలుసుకునే విధంగా ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ముఖ్య అతిధులుగా ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు సిద్ధార్థ యోగ విద్యాలయం రామచంద్ర ప్రకృతి ఆశ్రమ డాక్టర్ రామచంద్ర, డాక్టర్ ఎన్జీ పద్మ దంపతులతో పాటు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈనెల 24న ఉ.9 గం. నుంచి సా. 4 గం. వరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ఈ అవగాహన సదస్సుకు జిల్లాలోని ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ డాక్టర్ డి.రామ్ కిషన్ ప్రిన్సిపల్, ప్రభుత్వ వైద్య కళాశాల, నారాయణపేట సభాధ్యక్షుత వహించగా, కన్వీనర్ గా ఎన్ ప్రభాకర్ జిల్లా అధ్యక్షులు వ్యవహరించ నున్నట్లు తెలిపారు. అవగాహన సదస్సు గోడ పత్రికల ఆవిష్కరణ మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. నిర్వాహకులు యానాల ప్రభాకర్ రెడ్డి, ఎన్.ప్రభాకర్, పి.హరిదీప్ రెడ్డి, సంతోష్, సతీష్ డీకే.అరుణను చేనేత శాలువాతో సత్కరించి, గాంధీజీ మెమొంటోను అందించి కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నేచురోపతి వైద్య నిపుణుడు తిరుపతయ్య, ఎండోమెంట్ కన్వీనర్ గోపాల్ కిషన్, ఎన్.రవికుమార్ పాల్గొన్నారు.



## చేనేత కార్మికుల సంక్షేమానికి... ప్రత్యేక పాలసీ రూపొందించాలి

### చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్

**మోత్కూరు, ఆగస్టు 18(నిఘా న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో నిర్వీర్యమైన చేనేత పరిశ్రమను ప్రత్యేక పాలసీని రూపొందించి చేనేత కార్మికులను ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన మోత్కూర్ పట్టణ కేంద్రంలోని పద్మశాలి కాలనిలో జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.గత పదేండ్ల మోడీ పాలనలో హౌజ్ కం వర్క్ షెడ్,హెల్త్ ఇన్సరెన్స్,ఐసీఐసీఐ లొంబార్డ్ లాంటి అనేక సంక్షేమ పథకాలతో పాటు చేనేత సంక్షేమ బోర్డను కూడ రద్దు చేసిందని ఎన్నడూ లేని విధంగా నూలు,రంగులు, రసాయనాలు బట్టలపై కూడ జిఎస్టి పేరుతో పన్నులు వేసి,చేనేతను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాడిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేతకు చేయుత,చేనేత మిత్ర,చేనేత బీమా పథకాలను అమలు చేస్తూ జియో ట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి నెలకు ఐదు వేల చొప్పున వాళ్ల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధంగా రైతు భరోసా మాదిరిగా చేనేత భరోసా పథకాన్ని ప్రవేశపెట్టడంతో పాటు, చేనేత పరిశ్రమ, కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక పాలసీ రూపొందించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి రాములు,రాష్ట్ర కమిటీ సభ్యులు పసునూరి యాదయ్య, లక్ష్మి, రేగోటి శ్రీను, పసునూరి రమేష్, పరిశురాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష కమిటీ అధ్యక్షులుగా బాలరాజ్ గౌడ్

### 20 సంవత్సరాలుగా ఏకగ్రీవంగా ఎన్నిక

### చెరువులు కుంటలు కాలువల కబ్జాలపై ప్రత్యేక దృష్టి



**బోడుప్పల్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అఖిలపక్ష కమిటీ అధ్యక్షునిగా ఎల్లగోని బాలరాజ్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గత 20సంవత్సరాలుగా ఏకగ్రీవంగా అధ్యక్ష పదవిని చేపట్టిన బాలరాజు గౌడ్ ను మున్సిపల్ పరిధిలోని వివిధ రాజకీయ ప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చెరువులు కాలువలు ప్రభుత్వ స్థలాల రక్షణ తమ ప్రధాన కర్తవ్యం అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఏనుగు లక్ష్మయ్య, రాపోలు శంకరయ్య తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కబ్జాలపై హైడ్రా ఉక్కు పాదం

### చెరువులు కుంటలను రక్షించడం అభినందనీయం

### రంగనాథ్‌కు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ మద్దతు



**హైదరాబాద్, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నగరంలో చిన్న చినుకు పడితే చాలు వరద ఏరులై పారుతోంది. వర్షపు నీరు ఎక్కడికి పోవాలో తెలియని పరిస్థితి నెలకొంది. హైదరాబాద్ నగర పరిధిలో చాలా ప్రాంతాల్లో చెరువులు కుంటలు పార్కులు కబ్జాకు గురయ్యాయి. హైదరాబాద్ నగరంలో హైడ్రా పేరుతో చెరువులను, కుంటలను కబ్జా చేసిన వారిపై మీరు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం, హైడ్రా అధినేత రంగనాథ్ పనితీరు అభినందనీయం. మీలాంటి నిజాయితీ అధికారులు చేసే పనితీరును యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ధన్యవాదాలు తెలిపారు. అక్రమార్కులపై, కబ్జాదారులపై మీ పనితీరు ఇలాగే కొనసాగాలని కొరారు. మీరు చేసే పనికి యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ వ్యవస్థాపకులు రాజేంద్ర పల్నాటి హైడ్రా కమిషనర్ రంగనాథ్ పనితీరును అభినందించారు.

# నగరం నడిబొడ్డున సర్దార్ పాపన్న విగ్రహం

- సర్వాయి పాపన్న స్వగ్రామాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతాం :
- డిప్యూటీ సీఎం భట్టి




**రవీంద్రభారతి, ఆగస్టు 18 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నడిబొడ్డున సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.ఆయన జన్మస్థలాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. సర్దార్ పాపన్న 374వ జయంతి వేడుకలను పొన్నం అధ్యక్షతన హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో అధికారికంగా నిర్వహించారు. బీజేపీ, బీఆర్?ఎస్ పార్టీల నేతలతో పాటు గౌడ సంఘాల నేతలు సైతం రాష్ట్రవ్యాప్తంగా జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. సర్వాయి పాపన్న 374వ జయంతి సందర్భంగా ఆయన ధీర గాధను, జీవిత చరిత్రను నేతలు గుర్తు చేసుకున్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమంటూ స్మరించుకున్నారు. హనుమకొండ జిల్లా పరకాలలో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాలపై కొనసాగిన అణిచివేత దాడులకు వ్యతిరేకంగా పోరాడిన మహాయోధుడని కొనియాడారు. వేములవాడలో ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఆ యోధుడి ఆలోచన విధానాన్ని యువత కొనసాగించాలన్నారు.

### రాష్ట్ర వ్యాప్తంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని కేక్ కట్ చేశారు. సిద్దిపేట జిల్లా భూంపల్లిలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య నివాళులర్పించారు. తెలంగాణ తొలిరాజు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు పాపన్న అంటూ ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క వ్యాఖ్యానించారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగరం నడిబొడ్డున పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన స్వగ్రామాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

హైదారాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ సర్వాయి పాపన్నకు పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణభవన్‌లో జరిగిన జయంతి ఉత్సవంలో మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ , సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య పాల్గొన్నారు. సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ప్రారంభించింది తమ ప్రభుత్వ హయాంలోనేనని పేర్కొన్నారు.

సిద్దిపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాళులర్పించారు. బడుగులకు రాజ్యాధికారం కొరకు పాటుపడిన మహానుభావుడు పాపన్న గౌడ్ అని సిరిసిల్లలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్మరించుకున్నారు. ఏదో ఒక జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా గౌడ సంఘాల ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గౌడన్నలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com